నవతెలంగాణ 1
మెదక్
మంగళవారం | 12 నవంబర్ 2024 | www.navatelangana.com

అందోలులో జోనల్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట



10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలను జోగిపేట ఆర్డీవో పాండు సోమవారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో గౌరవవందనం స్వీకరించారు. క్రీడాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రీడలకు అందోలు, బట్వారం, చిట్కుల్, ఇస్నాపూర్, రాయికోడ్, ఆర్‌కే పురం, మోమిన్‌పేట్, వికారాబాద్, జహీరాబాద్, కోకట్ గురుకులాలకు చెందిన 900 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా గురుకులాల సమన్వయకర్త భీమయ్య, తహసీల్దారు విష్ణుసాగర్, ప్రిన్సిపాల్ డాక్టర్ సద్గుణ మేరి గ్రేసీ, పీడీ గణపతి, పీఈటీ మౌనికతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన అధ్యాపకులు, పీఈటీలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



స్వయం ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని జ్యోతినగర్‌కు చెందిన స్థానికులు నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపార సంస్థలను కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం ఉపాధితో ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధి మార్గాలను సృష్టించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా షాపు నిర్వా హకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, శేఖర్, పాస్టర్లు శంకర్, జోసెఫ్, జైపాల్, కనకేష్, శాముయేల్, స్థానికులు విజయ, పద్మ, వేణు, నారాయణ, ప్రసాద్, చందు, శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని మెలిగిరిపెట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గోవింద్‌రెడ్డి అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. అతడి కుటుంబాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని, అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగోళ్ల ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడీల సుధీర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, బీఆర్ఎస్ గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి మార్షల్‌ఆర్ట్స్‌కి సిరిపుర విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణా-హత్నూర



మండలంలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి ఎం.హరి ప్రసాద్, ఎనిమిదో తరగతి విద్యార్థి కాలే నాగేశ్వరిలు జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఉష్ణ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆ ఇద్దరు విద్యార్థులను మాజీ సర్పంచ్ నరేందర్ శాలువాతో సోమవారం సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం హర్షించదగ్గ విషయమని నరేందర్ అన్నారు. డిసెంబర్ నెలలో ఢిల్లీలో నిర్వహిస్తున్న పోటీలలో హరి ప్రసాద్, పంజాబ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న పోటీల్లో నాగేశ్వరి పాల్గొననున్నారని ఉష్ణ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గ్రాండ్ మాస్టర్ పోచయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష డాటా ఎంట్రీ ఆపరేటర్ రాష్ట్ర అధ్యక్షునిగా అనిల్ చారి



నవతెలంగాణ-రాయికోడ్

సమగ్ర శిక్ష డాటా ఎంట్రీ ఆపరేటర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగీతం గ్రామానికి చెందిన అనిల్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత ఉంచినందున సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అనిల్ చారి అన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను రాష్ట్ర మొత్తం రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అమృత, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ణాకర్, కోశాధికారి చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు జ్యోతి ,మల్లేష్, కనకయ్య, సలహాదారులుగా నాగేంద్రం, రాజేందర్, ధనలక్ష్మి, చంద్రశేఖర్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

మహాసభల జయప్రదానికి విరాళాల సేకరణ

నవతెలంగాణ-కొండాపూర్



2025 జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరగబోయే సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గో మహాసభలను జయప్రదం చేయడం కోసం గంగారం గ్రామంలో ఇంటింటా సీపీఐ(ఎం) పేరుతో సోమవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. ఎర్రజెండాను తామే కాపాడుకుంటాము అని ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తున్నదన్నారు. ప్రజా సమస్యలపై నికరంగా పోరాడుతున్నది కేవలం ఎర్రజెండానే మాత్రమే అన్నారు. కార్మిక, కర్షక, వృత్తిదారుల సమస్త ప్రజానీకం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిందన్నారు. కాబట్టి సీపీఐ(ఎం)రాష్ట్ర 4వ మహాసభల జయప్రదం కోసం ప్రజలంతా విరివిగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శికే.రాజయ్య, నాయకులు బాబురావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

రోడుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని.. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని రోడ్డు, భవన శాఖ అధికారి నర్సింలుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నుండి రాయిపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు విస్తరించడంతో పెద్ద వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు చిన్న వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టర్నింగ్ పాయింట్‌లో మర్రిపొదలు ఉండడంతో ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు.. ఈ విషయం రవాణా మరియు భావన శాఖ నారాయణఖేడ్ అధికారి నర్సింలు దృష్టికి సోమవారం తీసుకెళ్లడంతో కాంట్రాక్టు 13 తారీకు లాస్ట్ ఉందని, కాబట్టి ఎవరైనా కాంట్రాక్ట్ తీసుకుంటే పనులు తొందరగా చేస్తామన్నారు. కానీ కాంట్రాక్టు గురించి అధికారులు పేపర్ స్టేట్మెంట్ ఇవ్వకపోవడం అంటే పాలకవర్గం వారి కోసమే కాంట్రాక్టు వ్యవస్థ ఉన్నట్టు అనిపిస్తుందని అధికారులు వెంటనే రోడ్డు కాంటాక్ట్ తీసుకోవాలని ప్రెస్‌మీట్ ఇవ్వాలన్నారు .. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహిపాల్, రఘు ఉన్నారు.

ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ రాణి, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మజ రాణి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 11 ఏళ్లపాటు విద్యాశాఖ మంత్రిగా పనిచేసి దేశంలో విద్యా వ్యవస్థను పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఆయన నాయకత్వంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ఆయన రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా కూడా అపార సేవలు అందించారు. మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కూడా ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా నవంబర్ 11వ తేదీని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని జిల్లా రెవిన్యూ అధికారి పద్మజ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ దేవజా, డీఈఓ వెంకటేశ్వర్లు , పి డి మెప్మా గీత , యూవజన సంక్షేమ శాఖ ఖాసీం బేగ్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి , వడ్లు... కొనే దిక్కేది..!



- సీసీఐ నిర్ణయంతో జిన్నింగ్ మిల్లర్లు బందు
- ఎఫ్‌సీఐ నిబంధనపై రైస్ మిల్లర్ల అసంతృప్తి
- కొనుగోళ్లు సాగక రైతుల పడిగాపులు
- పంట కొగనుగోళ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్షం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటు పత్తి...అటు వడ్ల అమ్మకాల్లేక రైతులు అరిగోస పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనే నాథుడు లేక నెలల తరబడి మార్కెట్లలో పడిగాపులు కాయాల్సి వస్తుంది. సీసీఐ పెట్టిన నిబంధన వల్ల జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లను బంద్ చేశాయి. దీంతో పత్తి కాంటాలే ఆగిపోయాయి. మరో పక్క ఎఫ్‌సీఐ పెట్టిన 'ఔటర్న్' లెక్కను, రాష్ట్ర ప్రభుత్వం విధించిన బ్యాంకు గ్యారంటీని సవరించాలని రైస్ మిల్లర్లు మోరాయించడంతో వడ్ల కొనుగోళ్లు సైతం నిలిచిపోయాయి. మిల్లుల్లో పత్తి, కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పల వద్ద రైతులు కన్నీరు పెడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చలనం లేదనే చెప్పాలి. రైతులు పండించే పంటల్ని ప్రభుత్వాలే నేరుగా కొనుగోలు చేయాలని, మిల్లుల పేరిట జాప్యం చేయడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైస్ మిల్లర్ల సమస్యతో సాగని వడ్ల కొనుగోళ్లు

ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి సాగు ప్రధాన పంటగా ఉంది. మూడు జిల్లాల్లో కలిపి 7.50 లక్షలకు పైగా వరి సాగైంది. అధిక దిగుబడులు కూడా వస్తున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో 1070 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్ని ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు ఆర్భాటంగా ప్రారంభించారు. కొనుగోళ్ల షురూ కాగానే మిల్లర్లతో సమస్య వచ్చి పడింది. రెండు విషయాల్లో మిల్లర్లు ధాన్యం దిగుమతికి అయిష్టత చూపుతున్నారు. ఒకటి కేంద్రం పరిధిలోని ఎఫ్‌సీఐ రూపొందించిన సీఎంఆర్ పాలసీ కాగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బ్యాంకు గ్యారంటీ అనేది రెండోదిగా ఉంది. క్వింటాల్ ధాన్యాన్ని మిల్లింగ్ చేసినప్పుడు వచ్చే బియ్యం, నూకల లెక్కను ఔటర్న్‌గా చెబుతారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం మిల్లర్లకు ఇచ్చే ప్రతి 100 కిలోల ధాన్యానికి 67 కిలోల బియ్యం తిరిగి ఇవ్వాల్సి ఉంటది. రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితుల వల్ల సన్న రకం ధాన్యం మిల్లింగ్ చేస్తే నూక అధికంగా వస్తుందని మిల్లర్లు చెబుతున్నారు. ఔటర్న్‌ను 62 కిలోలకు ఖరారు చేయాలని మిల్లర్లు కోరుతున్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదు. మరో పక్క 2022-23 రబీ సీజన్‌లో చాలా మిల్లులు తీసుకున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేయలేదు. 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వరకు మిల్లర్ల వద్దే ఉండిపోవడంతో రికవరీ కోసం టెండర్లు పిలిచి వసూళ్లకు ప్రయత్నించారు. అయినా 10 లక్షల మెట్రిక్ టన్నులు కూడా రాబట్టలేదు. దీంతో ఈ సారి ధాన్యం కేటాయించే విషయంలో రైస్ మిల్లుల్ని నాలుగు కెటగిరిలుగా విభజించి బ్యాంకు గ్యారంటీని ఖరారు చేశారు. బియ్యం ఇస్తూ డిఫాల్ట్ కాని మిల్లర్లకు కేటాయించే ధాన్యంలో 10 శాతం బ్యాంకు గ్యారంటీ, డిఫాల్ట్ అయ్యి పెనాల్టీ, సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లు 20 శాతం, పెనాల్టీ పెండింగ్‌లో ఉన్న వాళ్లు 25 శాతం గ్యారంటీ ఇవ్వాలనేది నిబంధనపెట్టారు. మిల్లుల్లో ధాన్యంలేని, సీఎంఆర్ ఇవ్వని మిల్లులకు ధాన్యం కేటాయించకూడదని నిర్ణయించారు. మెదక్ జిల్లాలో 104 మిల్లులుంటే 60 బ్లాక్ లీస్ట్‌లో పెట్టగా 44 మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయించారు. సంగారెడ్డి, సిద్దిపేటలోని మిల్లర్లు కూడా బ్యాంకు గ్యారంటీ ఇచ్చే విషయంలో అసంతృప్తిగా ఉన్నాయి. 15 రోజుల వరకు అండర్ టేకింగ్ ఇవ్వాలని చెప్పినా మిల్లర్లు ముందుకు రావట్లేదు. మంగళవారం ఘట్‌కేసరిలో నిర్వహించే రైస్ మిల్లర్ల రాష్ట్ర స్థాయి సమావేశంలో తీసుకునే నిర్ణయాల్ని బట్టి వడ్ల కొనుగోళ్ల సంగతి తేలనుందని పలువురు మిల్లర్లు పేర్కొంటున్నారు. ఔటర్న్‌ను అంగీకరించకపోవడం, బ్యాంకు గ్యారింటీ ఇవ్వకపోవడం వల్ల మిల్లులకు ధాన్యం కేటాయింపు ఖరారు కాలేదు. దీంతో కొనుగోలు కేంద్రాల్లోనే వడ్ల నిల్వలుంటున్నాయి.

జిన్నింగ్ మిల్లుల బంద్...పత్తి కొనుగోళ్లకు బ్రేక్

సీసీఐ ఇటీవలే పత్తి కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించింది. అంతలోనే జిన్నింగ్ మిల్లర్లు బంద్‌లోకి వెళ్లారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 7 లక్షల ఎకరాల వరకు పత్తి సాగైంది. దిగుబడుల్ని కొనేందుకు ఉమ్మడి జిల్లాలో ఉన్న 46 జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోళ్ల కేంద్రాల్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు కేవలం 3.25 లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లే సాగాయి. మిగతా 70 శాతం పత్తి మిల్లుల్లోనే ఉండిపోయింది. సీసీఐ ఈ సారి కొత్త నిబంధన తెచ్చింది. జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం, సౌకర్యాలను బట్టి నాలుగు కెటగిరిలుగా మిల్లుల్ని విభజించింది. జిల్లాల వారిగా ఉన్న జిన్నింగ్ మిల్లుల్ని ఎల్-1, ఎల్-2, ఎల్-3 విభజించారు. ఎల్-1 మిల్లుల్లో పూర్తి స్థాయిలో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాకనే ఎల్-2 మిల్లుల్లో కొనుగోలు చేస్తారు. ఈ పద్ధతి వల్ల అన్ని మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు సాగే అవకాశంలేనందున తాము నష్టపోతామంటూ మిల్లర్లు చెబుతున్నారు. సోమవారం రాష్ట్రమంతటా సమ్మె చేయడంతో పత్తి కొనలేదు. సీసీఐ సెంటర్‌లోనే కాదు ప్రయివేట్‌గా కూడా మిల్లర్లు కొనుగోళ్లు చేయబోమన్నారు. ఎల్-1 మిల్లులకు దూరంగా ఉన్న రైతులు పత్తి తేవాలంటే రవాణా భారం పడుతుంది. జిన్నింగ్ మిల్లర్లతో మార్కెటింగ్, సీసీఐ అధికారులు చర్చలు జరిపినందున కొనుగోళ్లు నడుస్తాయని అధికారులు చెబుతున్నారు.

నష్టపోతున్న రైతులు

పత్తి, వడ్ల కొనుగోళ్లు సాగకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రలో ధాన్యం పోసి 20 రోజులు దాటిని కాంటా వేయట్లేదు. కాంటా వేసిన బస్తాలు ఎగుమతి కావట్లేదు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల ధాన్యం తడిసింది. రంగు మారడం, తేమ శాతం పెరగడం వల్ల కొనట్లేదు. పత్తి సైతం మిల్లుకు తెచ్చినా కొనట్లేదు. వర్షాల వల్ల పత్తి రంగు మారడం, తేమ అధికమవ్వడంతో రైతులు నష్టపోతున్నారు. ఎప్పటికప్పుడు కొనుగోళ్లు చేయకపోవడం వల్ల మార్కెట్లలో వడ్లు, పత్తికి నష్టమేర్పడుతుందని రైతు నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్యకర్తలకు అండగా ఉండి రుణం తీర్చుకుంటా

నవతెలంగాణ-రాయికోడ్



కార్యకర్తలకు అండగా ఉండి తన సొంత ఊరి రుణం తీర్చుకుంటానని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గొల్ల అంజయ్య అన్నారు. మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో జిల్లా గ్రంథాలయ నూతన చైర్మెన్‌కు సోమవారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో జన్మించి పట్టుదలతో చదివి లాయర్ వృత్తిని కొనసాగిస్తూనే.. కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో జిల్లాస్థాయి పదవి దక్కడం ఆనందంగా ఉందన్నారు. తమ గ్రామంతో పాటు.. మండలంలోని గ్రామాల ప్రజలకు ఏ విధమైన సమస్యలు ఉన్న అండగా ఉంటానన్నారు. సామాజిక సేవా కార్యాక్రమాల్లో ఎల్లవేళలా ముందుంటానన్నారు. అనంతరం మండలంలోని పలువురు నాయకులు ఆయన్ను శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీచైర్మెన్ సిద్దన్న పాటిల్, తాజా మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజ్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డపోతారంను మున్సిపల్‌గా మార్చొద్దని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని గడ్డ పోతారం గ్రామ పంచాయతీ తదితరాలను మున్సిపల్‌గా మార్చవద్దంటూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు గడ్డపోతారం గ్రామపంచాయతీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రత్యేకంగా ఓ వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని రోజులుగా గడ్డపోతారం తదితర ప్రాంతాలను మున్సిపల్‌గా మారుస్తారంటూ గ్రామాల్లో చర్చ జరుగుతుందని గ్రామీణ ప్రాంతాలైన వీటిని పంచాయతీలుగానే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ గా మారిస్తే.. ప్రజలపై పన్నుల భారం ఇతరత్రా ఇబ్బందులు గ్రామీణ ప్రజలకు పేరు భారంగా మారుతాయన్నారు. ఇప్పటికే గడ్డపోతారం ప్రాంతం కాలుష్యమయంగా ఉందని ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. గడ్డపోతారం పంచాయతీగానే ఉంచాలని వినతి పత్రంలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్ ఎంపీ బాలయ్య, సత్యనారాయణ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

45 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- లారీ, ఆటో సీజ్.. ముగ్గురు అరెస్టు

నవతెలంగాణ-పటాన్ చెరు

డంపు చేస్తున్న 45 క్వింటాల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన మండలంలోని బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. బీడీఎల్ భానూర్ సీఐ స్వామి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆందోల్ కు చెందిన జక్కపల్లి శంకర్ పటాన్‌చెరు మండలంతో పాటు, పరిసర ప్రాంతాల నుంచి సేకరించాడు. రేషన్ బియ్యంను ఆటో ద్వారా మండలంలోని పాశంమైలారం ప్రాంతంలో లారీలో డంపు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం వచ్చింది. దాంతో సోమవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో బీడీఎల్ పోలీసులు, సివిల్ సప్లై అధికారుల ఆధ్వర్యంలో దాడి చేసి డంపు చేస్తున్న లారీని పట్టుకున్నారు. అందులో ఉన్న 45 క్వింటాళ్ల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకోవడంతో పాటు లారీ, ఆటోను సీజ్ చేసి జక్కపల్లి శంకర్‌తో పాటు లారీ డ్రైవర్ ఇస్నాపూర్‌కు చెందిన విశాల్, భువనగిరికి చెందిన ఆటో డ్రైవర్ లోద్య శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు బీడీఎల్ బానూర్ సిఐ స్వామి గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గొల్లగూడెం 9వ వార్డు పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడి డాక్టర్ వసంతకుమారి హాజరై.. పాడి రైతులతో మాట్లాడుతూ 90శాతం ఆడదూడలు పుట్టే ఎదసూదులు అందుబాటులో ఉన్నాయని, గోపాలమిత్ర యొక్క సేవలు వినియోగించుకోవాలన్నారు. పాల దిగుబడి పెరగాలంటే మేలు రకమైన జాతులను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందు జాగ్రత్తగా వ్యాధి నిరోధక టీకాలు చేసుకోవాలని పలు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చూడు పరీక్షలు, గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, లేగ దూడలకు నట్టల నివారణ మందులు, డాక్టర్ యామిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ రాజేశ్వరరావు, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ లాడే మనీలా, గోపాలమిత్ర సూపర్వైజర్ సి.అర్జునయ్య, మజీద్, సత్యనారాయణ, అంజద్, పాడి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కంది



బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సైతం ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొని మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. అనంతరం శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, సిల్వర్ ప్రభాకర్ , ఆర్ వెంకటేశ్వర్లు, సుధీర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్

- పరారీలో ఇద్దరు
- జోగిపేట సీఐ అనిల్ కుమార్



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గంలోని వట్‌పల్లి మండలం పల్వట్ల గ్రామంలో గతనెల 21వ తేదీ అర్ధరాత్రి జరిగిన దొంగతనం కేసులో ఒకరిని అరెస్టు చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని జోగిపేట సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం ఆయన వివరించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం..

పల్వట్ల గ్రామానికి చెందిన సునందారెడ్డి కొడుకు వెంకట్‌రెడ్డి వ్యాపార నిమిత్తం బీదర్‌లో స్థిరపడ్డాడు. అప్పుడప్పుడు సొంత గ్రామానికి వచ్చి తనకు ఉన్న సుమారు 40 ఎకరాల పొలం పనులు చూసేందుకు వచ్చే వాడు. డ్రైవర్‌గా దూరపు బంధువు అయినా బీదర్‌కు చెందిన మహిపాల్‌రెడ్డిని పెట్టుకోవడంతో ఇద్దరూ గ్రామానికి వచ్చేవారు. అయితే గ్రామంలో అతని తల్లి ఒంటరిగా ఉండడాన్ని గమనించిన డ్రైవరు మహిపాల్‌రెడ్డి.. ఇంట్లో దొంగతనం చేయాలని భావించాడు. ఈ క్రమంలో ఆగస్టులో ఝరాసంఘం ప్రాంతంలో ఓ బైకు దొంగతనం కేసులో మహిపాల్ రెడ్డి జైలుకు వెళ్లాడు. అక్కడ మోసిన్, సోహెల్ అనే నేరస్తులు అతడికి పరిచయమయ్యారు. బయటకు వచ్చిన తర్వాత ముగ్గురు కలిసి.. వెంకట్‌రెడ్డి ఇంట్లో అతని తల్లి ఒకటే ఉంటుందని దొంగతనం చేయాలని ప్లాన్ వేసుకున్నారు. బైకుల పైన గ్రామానికి వెళ్లిన వారు సునందరెడ్డిని ఎలా పిలవాలి అని ఆలోచన చేస్తుండగా.. తాను గతంలో వెళ్లినప్పుడు గ్రామంలో సోయా పంట కోసే మిషిన్ పెట్టే మోహన్ పేరు గుర్తుకు వచ్చింది. గతంలో వెంకట్ రెడ్డితో పాటు వీరిద్దరు కూడా ఇంట్లో పడుకున్నారు. అతను పంపించాడు అని చెబితే ఆమె గడియతీస్తుంది అని భావించి మోహన్ పంపించాడు అమ్మ వర్షం వస్తుంది రాత్రి ఇక్కడే పడుకొని వెళ్తాము అని చెప్పడంతో మోహన్ మనుషులు అనుకొని ఆమె గడియ తీసింది. దాంతో వెంటనే ఆమె నోట్లో గుడ్డలు కుక్కి కాళ్లు కట్టిపడేశారు. ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెలతాడు, మాటీలు, చెవి రింగులు, రూ.20 వేలు ఎత్తుకెళ్లారు. వట్‌పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా డ్రైవర్ పై అనుమానం రావడంతో అతన్ని సోమవారం బీదర్ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నేరం ఒప్పుకున్నాడు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు. వారి వద్ద నుంచి పుస్తెలతాడు, దొంగతనానికి ఉపయోగించిన బైకు స్వాధీనం చేసుకున్నామరు. ఈ సమావేశంలో ఎస్ఐ విటల్, కానిస్టేబుల్ సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం



నవతెలంగాణ-అమీన్‌పూర్ : విధి నిర్వహణలోని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు సందిల బలరాం తెలిపారు. అదేవిధంగా కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డిపై జరిగిన దాడిని సైతం ఖండిస్తున్నామన్నారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ శిక్షించాలని కోరారు. ఉద్యోగులకు ప్రజాసేవల రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా.. వాటిని పరిష్కరించుకునేందుకు మార్గాలు ఉన్నాయని, కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యన్నారు.

సెయింట్ ఆంథోనీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు

నవతెలంగాణ-సంగారెడ్డి



జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాలతో సెయింట్ ఆంథోనీ జూనియర్, డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహి ంచారు. ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని చట్టలపైనా అవగాహనా కలిగి ఉండాల న్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో వివరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సూచించారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాల న్నారు. మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాల న్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాల్లో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డిలో సంప్రదించాలన్నారు. ఈ సదస్సులో కళాశాల డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ జవహర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు సేకరించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ కార్యాలయ సిబ్బందికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్వరజ్ పాటిల్ మాట్లాడుతూ.. కుటుంబ యజమాని కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్ -1 ఫారంలో 13వ నెంబర్ కాలమ్‌లో మీరు దివ్యంగులా అని అడిగారన్నారు. అయితే 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైకల్యాలను గుర్తించిందని. సర్వే పత్రంలోని కాలమ్ 13లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారన్నారు. హ్యాండ్ బుక్ లో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సర్వేలో 21రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టకారమన్నారు. సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక్క కోడ్ ఉండాల్సిన అవసరం ఉందని, 21రకాల వైకాల్యాలకు వెంటనే కోడ్‌లు కేటాయించి సర్వే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బసవరాజ్ పటేల్ కోశాధికారి ఇస్మాయిల్ నారాయ ణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్ నాగధ్గిద్ద అధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
మంగళవారం | 12 నవంబర్ 2024 | www.navatelangana.com

స్విమ్మింగ్ కోచ్‌ను నియమించాలని కలెక్టర్‌కు విద్యార్థుల వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని సిమ్మింగ్‌పూల్‌కు స్విమ్మింగ్ కోచ్ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని.. వెంటనే కోచ్‌ను నియమించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మాధురికి విద్యార్థులు సోమవారం వినతిపత్రం అందజేశారు. త్వరలోనే స్విమ్మింగ్ కోచ్‌ను నియమించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. గత మూడు నెలల క్రితం సిమ్మింగ్ కోచ్ శ్రీనివాస్‌గౌడ్ పదోన్నతి పై కరీంనగర్ వెళ్లగా.. ఆయన స్థానంలో స్విమ్మింగ్ కోచ్ నియమించకపోవడం పట్ల తీవ్ర ఇబ్బందులు పడినట్టు కలెక్టర్‌కు విన్నవించారు. వెంటనే స్విమ్మింగ్ కోచింగ్ నియమించాలని కలెక్టర్‌ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్, నిషిత, హంజేర్, మోక్షిత్, నిర్విజ్ఞ, తక్షిత్, విన్సెంట్, వినీత్, రోషిత్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ గ్రామానికి సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-మనూర్

మండలంలోని కమలాపూర్ గ్రామాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సోమవారం సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పైన అధికారులను, గ్రామస్థులను అడిగి తెలుసు కున్నారు. ప్రతీ కుటుంబ సభ్యుల వివరాలను అధికారులు తప్పకుండా నమోదు చేయా లని.. అలాగే ప్రజలు కూడా అధికారులకు సహకరికంచాలని సూచించారు. సర్వే పనులు పక్కాగా అమలు అయేటట్టు మండలం అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంపీడీఓ, కార్యదర్శి, సర్వే నిరహిస్తున్న ఉపాధ్యాయుడు దండు నర్సింలు ఉన్నారు.

అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సోమవారంఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామస్తులను ఎన్యుమరేటర్లను సమగ్ర సర్వే ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఓ, ఆర్డిఓ, ఎంపీడీవో, డిఎల్పిఓ, ఎమ్మార్వో, ఎంపీఓ, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర విద్యుత్ తీగలు తొలగించండి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మల్గి గ్రామంలోని కాశీనాథ్ కాలనీలో ప్రమాద కరంగా ఉన్న విద్యుత్ తీగలు తొలగించాలని మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు అందినట్టు తహసీల్దార్ భూపాల్ తెలిపారు. కాగా ఈ ప్రజావాణికి ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులు గైర్హాజర య్యారు. మండల సమస్యలు పరిష్కరించాల్సిన పలు శాఖల అధికారులు ప్రజావాణికి హాజరు కాకపోవడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రజావాణిలో ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, పలు శాఖల అధికారులు, మాజీ సర్పంచ్ మారుతి యాదవ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఝరాసంఘం, రాయికోడ్, న్యాల్కల్ మండలాల్లో నేడు(మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఏ మధు తెలిపారు. నేట ఉదయం 9గంటల నుంచి విద్యుత్ సంఫరా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

చౌటకూర్ ప్రజావాణిలో ఒక్క దరఖాస్తు



నవతెలంగాణ-చౌటకూర్

మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఒక దరఖాస్తు మాత్రమే వచ్చినట్టు ఇన్చార్జి తహసిల్దార్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి పంపిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రాత్రివేళల్లోనూ కుటుంబ సమగ్ర సర్వే



నవతెలంగాణ-మనూర్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం అధికారులు ప్రజల ఇంటికి వెళ్లగా కొందరు వ్యవసాయ పనులకు, కూలీ పనులకు వెళ్తున్నారు. దాంతో సర్వేను సమగ్రంగా పూర్తి చేయడానికి అధికారులు రాత్రివేళల్లోనూ ప్రజల ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మండలంలోని పలు గ్రామా ల్లో రాత్రివేళల్లో అధికారులు కుటుంబ సమగ్ర సర్వే చేపడుతున్నారు.

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీలో నూతనంగా ఏర్పాటు చేసిన పనీషియా మెరీడియన్ బ్లాక్ టు నూతన బ్రాంచ్‌ను అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సేవలు ఎంతో అవసరమన్నారు. కాబట్టి ఆస్పత్రి సేవలు ప్రజలకు అందుబాటులో విధంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్, కౌన్సిలర్ కృష్ణ,బోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోల్ గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. కంకోల్ గ్రామ శివారులో సర్వీస్ రోడ్డు పక్కన ఒక వ్యవసాయ భూమిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్ఐ తెలిపాడు. మృతుడు తెల్ల అంగీ, నల్ల ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. అతడి వయసు సుమారు 55 ఉంటుందని ఎవరైనా గుర్తు పడితే 8712656749కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఇంటింటి సర్వేలో తప్పులు నమోదు చేయొద్దు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు జిల్లా కార్మిక శాఖ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి సూచించారు. రామతీర్థం, హద్నూర్, గుంజేటి గ్రామాల్లో సోమవారం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ఎలా కొనసాగుతుందో పరిశీలించారు. రోజు ఎన్ని కుటుంబాలు సర్వే చేస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్రంగా పూర్తి సమాచారం సేకరించాలని.. అలాగే ప్రజలు కూడా సర్వేకు సహకరించాలన్నారు. సర్వే చేస్తున్న వారిలో పంచాయతి సెక్రటరీలు, సర్వే అధికారులు కృష్ణ ప్రతాప్ రెడ్డి, మహబూబ్ తదితరులున్నారు.

కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన



నవతెలంగాణ-న్యాల్‌కల్

వికారాబాద్ కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులపై దాడికి నిరస నగా న్యాల్‌కల్ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ అధికా రులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో తహసీల్దార్ భూపాల్, ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రావు, సిబ్బంది బిక్షపతి, సాయికుమార్ ఉన్నారు.

పంచాయతీ బోరుమోటర్ వైర్ చోరీ..



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని భూసారెడ్డిపల్లిలో గ్రామానికి మంచినీళ్ల సప్లయి చేసే బోరుబావి వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటర్ వైరు కత్తిరించుకుని వెళ్లారు. పది రోజుల క్రితమే 30 మీటర్లు ఆదివారం 20 మీటర్లు మోటార్ వైర్ కత్తిరించుకు వెళ్లారని గ్రామస్తులు, కార్యదర్శి ఆరోపిస్తున్నారు. గ్రామానికి మంచినీరు సప్లై చేసే బోరు మోటర్ వైరు ఎత్తుకెళ్లడంతో.. నీటి సరఫరాకు ఇబ్బందిగా మారుతున్నదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా బంగారు మైసమ్మ జాతర

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలోని ముబారక్‌పూర్(బి) గ్రామంలో వెలసిన బంగారు మైసమ్మ జాతరను గత 17 ఏండ్ల నుంచి ప్రతీయేడు కార్తీకమాసంలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు చుట్టుపక్కల 5 గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పిస్తారు.

ఇష్ట జూనియర్ కాలేజ్ న్యూ క్యాంపస్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరైన సీబీఐ మాజీ జె.డి లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గీతానగర్‌లో ఐబీటీ రామయ్య ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ న్యూ క్యాంపస్‌ను సీబీఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ ఏకగ్రతతో చదవి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాల ను చేరుకుని సమాజానికి దేశానికి ఆదర్శంగా ఉండాలన్నారు. కాగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చదువులో ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇష్టా ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ కార్తీక్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు, వైస్ ప్రిన్సిపల్ ఇబ్రహీం, కళాశాల అధ్యాపకుల బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్‌పూర్‌లో మెరిడీయన్ హాస్పిటల్ ప్రారంభం



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ పరిధిలోని శ్రీసాయి కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన పనిషియా మెరిడీయన్ హాస్పిటల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తేనే త్వరగా గుర్తింపు దక్కు తుందన్నారు. వైద్య రంగాన్ని సేవా కోణంలోనే చూడాలన్నారు. ఇలాంటి హాస్పిటల్స్ ఏర్పాటు వల్ల దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రాణాప్రాయం నుంచి బయటపడొచ్చని తెలిపారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహాగౌడ్, కౌన్సిలర్, బోయిని బాలమణి బాలరాజ్, కార్పొరేటర్ పుష్ప నాగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఇండ్ల స్థలాల కోసం కొన్నేండ్లుగా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. అందుకని ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండాలు పాతి గుడిసెలు వేస్తామన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలు కల్పించాలని కోరుతూ ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.టి.నర్సింహ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్‌రావు, జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలొద్దిన్, డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు, అజార్, ఆనంద్ చిరంజీవి, అశోక్, రూబిన, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే గడువు పొడిగించాలి

- ఎన్యూమరేటర్ల సంఖ్య పెంచి.. ఇండ్ల సంఖ్యను తగ్గించాలి
- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మానయ్య



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే చేయడంలో ఎన్యుమరేటర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిర్ణీత సమయంలో పూర్తయ్యే అవకాశం లేనందున గడువును పొడిగించాలని పీఆర్టీయూ టీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభు, జిల్లా గౌరవాధ్యక్షులు తుల సీరాం రాథోడ్‌లు అన్నారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ.. ఒక్కొక్క కుటుంబానికి 75 అంశాలతో కూడిన ప్రశ్నావళికి సమాచారం సేకరించడానికి 45 నిమిషాలకుపైగా సమయం పడుతు న్నదని, సరైన ప్రచారం లేని కారణంగా కుటుంబాల యజమానులు ఇండ్లలో అందుబాటులో ఉండడం లేదని, ఉన్నా కూడా కొందరు సరిగా స్పందించడం లేదని, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో సర్వే చేయడంలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతన్నాయ న్నారు. ఉదయం పూట సర్వే చేసేలా చర్యలు చేపట్టాలని, ఎన్యుమరేటర్ల సంఖ్యను పెంచి, ఎన్యూమ రేటర్ల ఇండ్ల సంఖ్యను తగ్గించాలని కోరారు. త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని పర్యవేక్షణ అధికారుల తీవ్ర ఒత్తిడి సరికాదని తెలుపుతూ, అనారోగ్యం కారణంగా సర్వే విధులకు హాజరు కాని ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, ఎన్యూవ రేటర్‌గావిస్తున్న కుటుంబాల సంఖ్య ఆధారంగా రెమ్యునరేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలు ఒంటి పూట నడపటం వల్ల రాబోయే రోజుల్లో పిల్లల ఎన్రోల్‌మెంట్ పై ప్రభావం పడే అవకాశం ఉన్నందున బడులు రెండు పూటలా నడిచే విధంగా సర్వేకు ప్రత్యామ్నాయ చేయాలనీ కూడ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

విద్యాభివృద్ధికి కలాం చేసిన సేవలు ఎనలేనివి





నవతెలంగాణ-జహీరాబాద్

విద్యాభివృద్ధికి అబ్దుల్ కలాం చేసిన సేవలు ఎనలేనివని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యావేత్త, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మెన్ మచ్చేందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఆచార్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ మాట్లాడుతూ.. ఆజాద్ ఆశించిన దేశీయ విద్యారంగాన్ని ప్రతిష్ట పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, కే.నందు గౌడ్,దత్తు, నికిత, ఈర్ష సుల్తానా,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

కోహిర్ : మండల విద్యాశాఖ కార్యాలయంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోహీర్ టౌన్ మహమ్మద్ షౌకత్ అలీ, మాజీ అధ్యక్షుడు కోహీర్ మండల్ ముహమ్మద్ జలీల్, అహ్మద్ మహమ్మద్ మజీద్ అలీ, ఇంజనీర్ ముహమ్మద్ యూసుఫ్ అబ్దుల్, మతీన్, నగేష్, మహ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు

- అదనపు కలెక్టర్ మాధురి
- సోమవారం ప్రజావాణిలో 39 ఫిర్యాదులు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచేలా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు, డీఆర్ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపాలన్నారు. ప్రజల కష్టాలు, అవసరాలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ జానకిరెడ్డి, డీపీఓ సాయిబాబా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పీఎఫ్, ఈఎస్ఐ వెంటనే జమచేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ఏవోకి వినతి




నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ.. గత అనేక సందర్భాల్లో పీఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించినా పరిష్కరించ కుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ విత్ డ్రా సమస్యను కూడా పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఏంటన్నారు. తక్షణమే సమస్య పరి ష్కారం చేయాలని, లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఏవో మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడి వెంటనే ఈ సమస్యల్ని పరిష్కరించాలి ఆదేశి ంచారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యాదగిరి, మున్సిపల్ యూనియన్ నాయకులు యశోద, సంజీవ్, నాగమ్మ, తుకారాం , సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుకు తిప్పలు

- పత్తి తీసుకోబోమని ఫ్లెక్సీలు, స్టిక్కర్లు
- జిన్నింగ్ మిల్లుల వద్ద రైతుల పడిగాపులు





నవతెలంగాణ-మునిపల్లి

ఆరుగాలం కష్టం చేసి పండించిన పత్తి రైతులకు పంట చేతికొచ్చిన సమయంలోనూ ఇబ్బందులు తప్పడం లేదు. సీజన్ ప్రారంభంలో వర్షాభా వంతో.. ఆ తర్వాత భారీ వర్షాలతో, అధిక తెగుళ్ల, చీడపురుగుల బెడదతో ఈసారి రైతులు తీవ్రంగా నష్టపోయారు. దాంతో ఎకరాకి 10 నుంచి 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సింది.. 5 నుం చి 6 క్వింటాళ్లకు పడిపోయింది. ఓ పక్క దిగుబడి తగ్గి ఆం దోళన చెందుతున్న రైతాంగానికి మరోపక్క జిన్నింగ్ మిల ్లల, కొనుగోలు కేంద్రాల యాజమాన్యాలు పత్తి తీసుకో బోమని ఫ్లెక్సీలు, స్టిక్కర్లు పెట్టి ఆందోళన కలిగి స్తున్నాయి. మరోవైపు సోమవారం నుంచి సీసీఐ ప్రారంభమవ ుతుందని తెలుసుకున్న రైతులు ట్రాక్టర్లతో, ఎడ్లబండ్లతో పత్తిని జిన్నింగ్ మిల్లుల వద్దకు పెద్ద ఎత్తున తీసుకువచ్చి కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గానీ, జిన్నింగ్ మిల్ యాజమాన్యం గానీ స్పందించి వెంటనే పత్తిని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

వీవోఏల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకెపి వీవోఏలా సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ పక్కన చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద టెంటు వేసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏలు గత 20 ఏండ్ల నుంచి అనేక రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేవిధంగా సేవలందిస్తున్నా. వారికి మాత్రం కనీస వేతనం, చట్టపంమైన సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. పోరాటాల సందర్భంగా ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నా అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. గ్రామ సంఘాలకు బకాయి ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్ ఇవ్వాలని, ప్రతి గ్రామ సంఘానికి ఒక ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ జి.ఓ ప్రకారం గ్రామ సంఘం నుండి రూ.3000 వేతనం ఇవ్వాలన్నారు. వీవోఏలను సేర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, 20 లక్షల బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ ఇతర సౌకర్యాలు అమలు చేయాలన్నారు. ప్రతి నెల రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు నగేష్ కార్యదర్శి ముస్తఫా నాయకులు అనిత, కాజా మల్లయ్య, విజయ, ప్రవీణ్, కాంతమ్మ, సుమ లత, చంద్రకళ, అన్వర్,భాగ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మద్దతు ధర అడిగితే జైల్లో వేసిన ఘనత బీఆర్ఎస్‌ది

నవతెలంగాణ-పటాన్‌చెరు

రైతులు మద్దతు ధర అడిగితే జైల్లో వేసిన ఘనత బీఆర్ఎస్‌ది అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐఎన్టి యుసీ జిల్లా అధ్యక్షులు కొలూకరి నర్సింహారెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. వరి వేస్తే ఉరి.. వరి వేస్తే రైతులకు జరిమాన అని గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డుల పైన పెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. గతబీఆర్ఎస్ ప్రభుత్వంలో 4500 వరి కొనుగోళ్ల సెంటర్లు పెడితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 7750 కొనుగోళ్ల సెంటర్లు తెరిచాన్నారు. సన్న వరికి రూ.500 బోనస్ కలిపి 2850కి క్వింట ాలు కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తవదే అన్నారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ జిల్లాకు రాష్ట్రానికి పట్టిన శనీశ్వరులు అంటూ విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు ముదిరాజ్, అక్షితూ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE IX ADDL DISTRICT & SESSIONS JUDGE :: RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.No.934 of 2023
IN
O.S.No.901 of 2022
BETWEEN:
Ramesh Ponugoti ...Petitioner/Plaintiff
AND
M.Ramchandraiah & another ....Respondents/Defendants
NOTICE
To,
Kashipuram Anjamma W/o Pedda Ramaiah, D/o.Mailaram Ramchandraiah @ Ram Chandar Aged about 54 years, Occ: House Wife, R/o,H.NO.8-17, Nagsanpally Village, Sadashivapet Mandal, Sanga Reddy District
(Respondent No.4)
Whereas the above named Petitioner/Plaintiff has filed the above application against you and other respondents being the Lrs of Defendant No.1 Mailaram Ram chandraiah @ Ram Chandar in above suit in OS.No.901/2022 filed for Specific Performance in respect of Suit Schedule Property against you and other Respondents
Take notice that the above IA.No.934 of 2023 in OS.No.901 of 2022 is posted on 27-11-2024 at 10.30 A.M for your appearance and Counter if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available.
// BY ORDER OF THE COURT //
SAMPURNA ANAND
RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

IN THE COURT OF HON'BLE IX ADDL DISTRICT & SESSIONS JUDGE :: RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.933 of 2023
IN
O.S.No.901 of 2022
BETWEEN:
Ramesh Ponugoti ...Petitioner/Plaintiff
AND
M.Ramchandraiah & others ...Respondents/Defendants
NOTICE
To,
Kashipuram Anjamma W/o Pedda Ramaiah, D/o.Mailaram Ramchandraiah @ Ram Chandar Aged about 54yrs, Occ: House Wife, R/o, H.no.8-17, Nagsanpally Village, Sadashivapet Mandal, Sanga Reddy District.
(Respondent No.4)
Whereas the above named Petitioner/Plaintiff has filed the above application against you and other respondents being the Lrs of Defendant No.1 Mailaram Ram chandraiah @ Ram Chandar in above suit in OS.No.901/2022 filed for Specific Performance in respect of Suit Schedule Property against you and other Respondents
Take notice that the above IA.No.933 of 2023 in OS.No.901 of 2022 is posted on 27-11-2024 at 10.30 A.M for your appearance and Counter if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available.
// BY ORDER OF THE COURT //
SAMPURNA ANAND
RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

నూజివీడు సీడ్స్ మెగా ఫీల్డ్ విజిట్

నవతెలంగాణ-పాపన్నపేట



నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామంలో సోమవారం మెగా ఫీల్డ్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య యన్‌పీ-9359-9 వరి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ విత్తనంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని కంపెనీ నేషనల్ సేల్స్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. అగ్గితెగులు, వరిని ఆశించే తెగుళ్లను శక్తివంతంగా ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పొందే మెళకువలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో 12మెట్ల కిన్నెర కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగిలయ్య తన పాటలు, సంగీతంతో రైతులను అలరించారు. నేషనల్ సేల్స్ ఎనేబుల్మెంట్ మేనేజర్ తూముస్రామాట్, తెలంగాణ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ ప్రతినిధులు రాజు, భారాస నాయకులు ఏడుకొండలు, తదితరులున్నారు.

మాసాయిపేట ఎంఈఓగా లీలావతి

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండలం ఏర్పాటై కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా పాఠశాలల బలోపేతం కోసం మండల విద్యాధికారి ఎంతో కీలకమైన పోస్టు అయినప్పటికీ ఇప్పటివరకు ఎంఈఓ పోస్టును భర్తీ చేయక పోవడం ఉపాధ్యాయుల్లో కొంత నిరాశను ఎదురైన మాట వాస్తవమే ఉపాధ్యాయ సంఘాలు అన్నారు. ఈ తరుణంలో సోమవారం మాసాయిపేట మండల కేంద్రంలో పనిచేస్తున్న లీలావతి మాసాయిపేట ఎంఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయ సంఘాలు ఆమెకు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న క్రమంలో ఎంఈఓగా ప్రమోషన్ రావడం గర్వంగా ఉందన్నారు. మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నంత పాఠశాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ అందరి సహకారంతో పాఠశాల బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు

ముగ్గురు దొంగలకు రిమాండ్..

నవతెలంగాణ-నిజాంపేట



గత నెల దసరా పండుగ తెల్లవారి రోజున మండల పరిధిలోని చల్మెడ కమాన్ వద్ద ఎంఎస్ దాబాలో పడి దోచుకు వెళ్లిన దొంగలను సోమవారం రిమాండ్కు పంపించడం జరిగిందని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ ధాబాలో పడిన దొంగలను సీసీ కెమెరాలు ద్వారా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఏ 1 గా కొట్టిడి స్వామి పై కేసు నమోదు చేసి, బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని, నీల నరేష్ ఎ2 గా బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి, రెడ్డి గారి స్వామి ఏ 3 గా ఇసన్నపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-టేక్మాల్



మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను టేకుమారిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంఏ సలీం మాట్లాడారు. భారత స్వాతంత్రోద్యమంలో కీలకపాత్ర వహించారు, కలామ్ గారు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాలీ, పెర్షియన్ వంటి భాషలలో ప్రావీణ్యుడు భారత దేశంకు మొదటి విద్యా శాఖ మంత్రిగా 11 సంవత్సరాలు పాటు పని చేశారని అన్నారు. భారతదేశ కీర్తి ప్రతిష్టను ఇనుమడింపజేసిన మహానుభావుడు తత్వశాస్త్రాలను అధ్యయనం చేసిన గొప్ప దార్శనికుడు బహుభాషా కోవిదుడు అని ఆయన చెప్పారు. ఎన్నో భాషలను అనర్గళంగా మాట్లాడగలిగిన దిట్టని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ మిమ్బర్ మహమ్మద్ మజ్హర్, టేక్మాల్ మాజీ సర్పంచ్ పాపయ్య, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు శేషు, జిల్లా యువత కార్యదర్శి నైకోటి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య, గ్రామ బాబా భాయ్, దస్తగీర్, బాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



(ఫైల్)

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పెద్ద శంకరంపేట గ్రామంలో జరిగింది. జంగం చింటూ (25) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని స్థానిక ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జంగం చింటూ(25) కూలీ పనులు చేస్తూ రెండేండ్ల కొడుకు, భార్యతో కలిసి బీరంగూడలో నివాసం ఉంటున్నాడు. కొద్దిరోజుల క్రితం చింటూ భార్య కాన్పు సమయంలో ఆరోగ్యం భాగాలేక వైద్య ఖర్చుల కోసం బంధువుల దగ్గర నాలుగు లక్షల రూపాయలు అప్పు చేశారు. అయితే కూలి పనుల చేయగా వచ్చే డబ్బులతో అప్పు కట్టినా.. తీరడం లేదంటూ భార్యతో చెప్పుకొని బాధపడేవాడు. ఈ క్రమంలో బంధువుల పెళ్లి కోసం ఈనెల 8వ తేదిన బీరంగూడ నుంచి శంకరంపేటకు వచ్చి ఇక్కడే ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం బంధువుల పెండ్లి అయి పోయిన తర్వాత సమగ్ర సర్వే నడుస్తుందని తనని తన కొడుకుని ఇక్కడే ఉండాలని చెప్పి, సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటి నుంచి బయలు దేరి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు శంకరంపేట గ్రామ శివారులో గల తిరుమలాపూర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం రోజున మృతదేహం లభ్యం కాకపోవడంతో.. సోమవారం ఉదయం గజ ఈత గాళ్ల సాయంతో వెతకగా ఉదయం 8 గంటలకు మృత దేహం లభ్యమైంది. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల తన భర్త చెరువులో దూకి చని పోయినాడని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేస్తున్నారు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నవతెలంగాణ-టేక్మాల్



(ఫైల్)

అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన ఘటన టేక్మాల్ మండలం చెరువు ముందరి తండా గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల చెరువు ముందరి తండాకు చెందిన అనిత (28) సంవత్సరాల మహిళ ఆదివారం ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అయితే ఇంటి పక్క వారితో గొడవ కారణంగా అనితను కొట్టి చంపారని బంధువులు ఆరోపించారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న అల్లాదుర్గం సీఐ రేణుక, టేక్మాల్ ఎస్సై రాజేష్‌తో కలిసి ఘటన స్థలానికి చేరుకుని గ్రామంలో ఇరువర్గాల మధ్య ఏలాంటి గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త నర్యనాయక్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట



అనారోగ్యంతో బాధపడుతూ ఏ పని చేయలేక కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారడంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొమ్లా తండాలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వివరాల ప్రకారం.. ధాక్యాతండా పరిధిలోని పొమ్లా తండాకు చెందిన మునావత్ పోమ్లా(38) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కూలీ పనులు చేయలేక పోయాడు. కుటుంబాన్ని పోషించడం కోసం చిన్న చిన్న అప్పులు చేశాడు. ఈ క్రమంలో కుటుంబ పోషణ కోసం దిగులు చెందుతుండేవాడు. ఆదివారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తండా శివారులోని రోడ్డు పక్కన ఉన్న ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తరువాత అటుగా వెళ్లిన తండా వాసులు చెట్టుకు ఉరి వేసుకొని ఉన్న అతన్ని గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులకు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన తాతపాపన్ పల్లి కర్రె మల్లేష్ సోమవారం ఉదయం కారు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేష్ రోజూమాదిరిగానే ఇంటినుంచి పాలను తీసుకొని తూప్రాన్‌కి వచ్చి వాటిని విక్రయించాడు. ఇంటికి తిరిగి వెళుతున్నా క్రమంలో తూప్రాన్ శివసాయి ఫంక్షన్ హాల్ సమీపంలో వెనక నుంచి అతడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు. మృతుని కుమారుడు కర్రె కనకరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, ప్రమాదానికి కారణమైన బొగ్గుల ప్రశాంత్‌పై కేసు నమోదు అయినట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

- ఏఈ విద్యుత్ శాఖ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్‌లో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏ.ఈ వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. మనోహరాబాద్ సబ్ స్టేషన్ 132 కెవిఏ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు తెలిపారు.కావున విద్యుత్

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడానికే సమగ్ర సర్వే

- మెదక్ జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలో సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. సమగ్ర కుటుంబ ఇంటిని సర్వే ద్వారా తీసుకున్న వివరాలను ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు నేరుగా అమలు చేయడానికి ఈ సర్వే ఎంతగానో తోడ్పడుతుందన్నారు. సమగ్ర సర్వేలో ఎన్యుమెటర్‌లు పూర్తి వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భూమి వివరాలు కులవృత్తులు, చేస్తున్నారా లేదా ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఉందా లేదా గత ఐదు సంవత్సరాలలోపు ఏమైనా ప్రభుత్వ రుణాలు తీసుకున్నారా లేదా, ప్రభుత్వము నుంచి రిజర్వేషన్లు పొంది ఉన్నారా ఇంట్లో ఎంతమంది చదువుకున్నారు. ఎక్కడి వరకు చదువుకున్నారు. అనే అంశాలపై ఇంటి యజమానుల నుంచి వివిధ అంశాలపై వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు వారి సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేట తహసీల్దార్ గ్రేసీబాయ్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఈవో వెంకట రాములు, తదితరులు ఉన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

- ప్రభుత్వమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది..
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-హవేలిఘనపూర్



రాష్ట్ర ప్రభుత్వమే వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. సోమవారం మండలంలోని కప్రాయిపల్లి తాండలో సేవాలాల్ వార్షికోత్సవం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం పట్ల దిగాలు చెందకూడదని వివరించారు. జిల్లా జెసి నగేష్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ వరి ధాన్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. జెసి నగేష్ స్పందించి రైతులకు అండగా ఉండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని వివరించారు. అనంతరం సేవాలాల్ ఉత్సవంలో పాల్గొన గురువును మైనంపల్లి హనుమంతరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరుశురామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు లష్కరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాజేందర్ రెడ్డి, రాములు, రాజు, చిట్యాల శ్రీనివాస్, శ్రీకాంత్, నాగిరెడ్డి, పోశెట్టి రామచంద్రరావు, ప్రతాప్ రెడ్డి, నరేష్ గౌడ్, భూపాల్ గౌడ్, చేర్తిరి మల్లయ్య, తండా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నందిని

- జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



ఎస్‌జీఎఫ్ మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 వాలీబాల్ బాలికల విభాగంలో మండల పరిధి మానేపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిని విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం మానేపల్లి గ్రామంలో అండర్ 14 వాలీబాల్ పోటీలో పాల్గొనడానికి వెళుతున్న నందిని పాపన్ వెల్దుర్తి మండల శాఖ తరపున విద్యార్థికి స్పోర్ట్స్ షఉస్ అందించడం జరిగింది. అనంతరం ఆమెను ఉపాధ్యాయ సంఘాలతో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి శాలువలతో సన్మానించారు.తాపస్ మండల అధ్యక్షులు కోనేరు పోచయ్య, ప్రధాన కార్యదర్శి సల్లారం నరేందర్ రెడ్డి, మండల విద్యాధికారి యాదగిరి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సీతారాం, ఉపాధ్యాయులు కౌసల్య పాల్గొన్నారు.

మెదక్‌లో ప్రారంభమైన గురుకుల కళాశాల పోటీలు

- విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి
- మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం 10వ రాష్ట్రస్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా ప్రారంభమైంది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలకు చెందిన 13 గురుకుల పాఠశాలల క్రీడాకారులు 1105 మంది హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో లాంగ్‌జంప్, హై జంప్, షార్ట్‌పుట్, అథ్లెటిక్స్, రన్నింగ్, బాల్ బ్యాడ్మింటన్, డిస్కస్‌త్రో, చెస్, క్యారమ్, హ్యాండ్ బాల్ పోటీలు జరుగనుండగా తొలిరోజు మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, కో ఆర్డినేటర్ సువర్ణ లత ప్రారంభించారు. ఈ నెల 14 వరకు పోటీలు కొనసాగనుండగా విజేతలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నారు. 2024-2025కు సంబంధించి 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా మెదక్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను డీఎస్పీ ప్రసన్న కుమార్, కో ఆర్డినేటర్ సువర్ణ లత క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జాతీయ, ఒలంపిక్స్, సొసైటీ జెండాలను ఓవరాల్ డీఎస్పీ, సీఐ నాగరాజు, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు ఎగురవేశారు.డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగంలోనూ రాణించినవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడా పోటీలను స్పూర్తిగా తీసుకొని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. సీఐ నాగ రాజు మాట్లాడుతూ మనం శారీరకంగా, మానసికంగా బలపడా లంటే క్రీడలు చాలా ఉపయోగపడతాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. జిల్లా కో ఆర్డినేటర్, మెదక్ ప్రిన్సిపాల్ సువర్ణ లత మాట్లాడుతూ నిరంతర సాధనతోనే విద్యార్థుల్లో అన్ని రంగాల్లో రాణించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రామక్క పేట్, చిన్నబోనాల, బద్దెనపల్లి, ఇల్లంతకుంట, వేములవాడ, చొప్పదండి, హుజూరాబాద్, నర్మల, వర్గల్, గజ్వేల్, కొల్చా రం, తూప్రాన్, రామాయంపేట ప్రిన్సిపాలు, విద్యార్థులు హాజరయ్యారు.

జిల్లా స్థాయి వాలీబాల్‌కు సర్దన పాఠశాల విద్యార్థి

నవతెలంగాణ-హవేలిఘనపూర్



ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 14 పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రమావత్ సచిన్ 8వ తరగతి ఎంపికైన ట్లు పీఈటీ సత్యనారాయణ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సర్దన ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదు వుతున్న విద్యార్థి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో గెలిచి ఈనెల16,17,18 లో మోడల్ స్కూల్ చేగుంటలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీకి ఎంపికైనటువంటి సర్దన విద్యార్థి రమావత్ సచిన్‌ను ఈ విద్యార్థి ఎంపికకావడానికి కోచింగ్ పీఈడి సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్దన ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

జిల్లాస్థాయి వాలీబాల్ జట్టుకు మేరీస్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ జట్టుకు సెయింట్ మేరీస్ విద్యార్థిని ఎంపికైయిందని స్కూల్ ప్రిన్సిపాల్ కటా రాయప్ప అన్నారు. సోమవారం విద్యార్థి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయ హాసిని 9వ తరగతి విద్యార్థిని ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపిక అవ్వడం సంతోషకరమన్నారు. శనివారం సిద్దిపేటలో ఎస్ జి ఎఫ్ బాలికల అండర్ 14 ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికలు నిర్వహించరన్నారు. దీనిలో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేటకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నాం న్నారు. సిద్దిపేట జిల్లా నుండి అత్యుత్తమ ప్రతిభా కనపరిచిన నలుగురు బాలికలను ఉమ్మడి మెదక్ జిల్లా బాలికల వాలీబాల్ జట్టుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్ కు చెందిన జయ హాసిని 9వ తరగతి విద్యార్థిని ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు . రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ వాలీబాల్ పోటీలను చేగుంటలో ఈనెల 18,19, 20 తేదీలలో నిర్వహిస్తున్నా రన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్జీఎఫ్ బాలికల వాలీబాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను క్యాంపుకు సోమవారం నుండి చేగుంటలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ పీఈటీ వెంకటేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండల దాచారం గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. మద్దతు ధర ప్రభు త్వం కల్పిస్తుం దని ఎవరు దళారులను ఆశ్రయిం చవద్ద న్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి భాస్కర్, సుఖేందర్ రెడ్డి, రాములు గౌడ్, అజ్గర్, దాచారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, బండి పర్వతాలు యాదవ్, గోపాల్ రెడ్డి, జూపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో భవిష్యత్తు అంధకారం

- ఎస్సై సుభాష్ గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్



మూఢనమ్మకాలతో భవిష్యత్తు అంధకారమని ఎస్సై సుభాష్ గౌడ్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సీఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో మనోహరాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాళ్ళకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై సుభాష్ గౌడ్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింగం, కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో చిలిపిచెడ్ మొదటి స్థానంలో ఉండాలి

- ఎంఈఓ విట్టల్

నవతెలంగాణ-చిలిపిచేడ్



2024 చిలిపిచెడ్ మండలం మొదటి స్థానంలో ఉండాలని చిలిపిచేడు మండల ఎంఈఓ విట్టల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంఈఓ విఠల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. మండల విద్యాధికారి విఠల్ మాట్లాడుతూ నేషనల్ అచీవ్మెం ట్ సర్వే 2024 ప్రాముఖ్యత, ప్రశ్న పత్రం విశ్లేషణ, మూల్యాంకనం గూర్చి వివరించారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరు పాఠశాల సమయపాలన పాటిం చాలని సూచించారు. ఉపాధ్యాయుల, తల్లితండ్రుల సమావేశం నిర్వహణ, విద్యార్థుల హాజరు మెరుగు పరుచుటకు తగు సూచనలు, సలహాలను ఉపాధ్యాయులకు తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరు ఒత్తిడి లేకుండా సమర్ధవతంగా పని చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఒత్తిడి తగ్గించడానికి తగు సూచనలు ఇచ్చారు . మండలంలోని పాఠశాల సందర్శనలో భాగంగా ఉపాధ్యాయుల పని తీరు బాగుందని తెలిపారు. ఏకోపాధ్యయ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు తరగతి గది నిర్వహణ కోసం అవసరమైన చర్యలు, కృత్యాల నిర్వహణ గూర్చి వివరించారు. డిసెంబర్ నెలలో జరగబోవు నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో చిలిపిచేడ్ మండలం జిల్లాలో మొదటి స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-మెదక్‌టౌన్



సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని టీఎస్ యుటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు పద్మారావులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలతో ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో వెలిబుచ్చిన అభిప్రాయాలకు భిన్నంగ క్షేత్రస్థాయిలో అధికారులు తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తున్నారని అన్నారు. క్రమశిక్షణ చర్యలు సోకాజ్ నోటీసులు అంటూ బెదిరిస్తున్నారు. ఈ రకంగా ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తే సర్వే సక్రమంగా జరిగే అవకాశం లేదు. సర్వే సక్రమంగా జరగాలంటే క్రింది చర్య లు తీసుకోవాలని అన్నారు. సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి. సర్వే చేయాల్సిన కుటుంబాల సంఖ్య గరిష్టంగా 100 కే పరిమితం చేయాలి అన్నారు. పట్టణ ప్రాంతంలో ప్రైవేటు ఉపాధ్యాయులను, ఇతర ఉద్యోగులను నియమించాలని కోరారు. యుపీఎస్, హైస్కూల్ ఉపాధ్యాయులను కూడా వినియోగించుకోవాలి అన్నారు. సానుకూలంగా ప్రోత్సహిస్తూ సర్వే సజావుగా సాగేందుకు సహకరించాలి అన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రోడెక్కిన రైతులు

నవతెలంగాణ-చిన్నశంకరంపేట



వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. మండలంలోని గవ్వలపల్లి ఎక్స్ రోడ్ వద్ద రైతు సంఘాలు సంఘటితమై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. చేగుంట టు మెదక్ ప్రధాన రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తూతు మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాని వరి ధాన్యాన్ని తూకం వేయడంలో ఆలస్యం చేయడంపై రైతులు మండి పడ్డారు. విధిలేని పరిస్థితులలో రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ధర్నాలు చేసిన రైతుల గోస ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

ఇంటిపై నుంచి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మనోహరాబాద్



ఇంటిపై ఉన్న చెట్టు కొమ్మలను కొట్టడానికి ఇంటిపైకి ఎక్కి చెట్టు కొమ్మలు కొడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో నుదిటిపై రక్తగాయాలు కాగా వెంటనే ఆసు పత్రికి తరలించి నప్పటికి మృతి చెందినాడు. ఈ సంఘటన మండలంలోని కోనాయిపల్లి (పీటి) గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగింది. కూతురు నంద భవాని ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కోనాయిపల్లి గ్రామానికి చెందిన రాజు (52) ఇంటిపై నున్న చెట్టు కొమ్మలను కొట్టడానికి ఇంటిపైకి ఎక్కినట్టు తెలిపారు. చెట్టు కొమ్మలను కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిపోయి నట్టు తెలిపారు. దాంతో పెద్ద శబ్దం రావ డంతో బయటకు వచ్చి చూడగా తన తండ్రి ఇంటిపై నుంచి కింద పడి నుదు టిపై రక్తగాయాలైనట్టు తెలిపారు. వెంటనే రాజు ను మేడ్చల్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రి కి తరలించినట్టు తెలిపారు. అప్పటికే రాజు మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపినట్టు తెలిపారు. దాంతో శవాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు కూతురు తెలిపారు. ఈ మేరకు మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నట్టు తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపాలి

- టేక్మాల్ నవ్యభరతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటి భాస్కర్

నవతెలంగాణ-టేక్మాల్



గ్రామ పంచాయతీ పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపలని టేక్మాల్ నవ్యభరతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటి భాస్కర్, టేక్మాల్ మాజీ సర్పంచ్ సుప్రజ భాస్కర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ మెదక్ జిల్లా అదనపు కలెక్టర్, మంచు నగేష్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ రావును కలిసి వినతి పత్రం ద్వారా టేక్మాల్ గ్రామ ప్రజలమైన మేము మా గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ.కోఆపరేటివ్. డీసీఎంఎస్. వరి కొనుగోలు కేంద్రాల్లో జోకిన బ్యాగులు సుమారుగా 4వేల బ్యాగులు ఉన్నవి, వరి ధాన్యం కుప్పలు తెప్పలుగా ప్రతి సెంటర్లో చాలా ఉన్నవి. వరి కొనుగోలు సెంటర్లు ప్రారంభించి 20 రోజులు అయినప్పటికీని ఇప్పటివరకు వరి ధాన్యం కుప్పలు ఎక్కడికి అక్కడే ఉండటంతో రైతులు చాలా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కావున గ్రామ పంచాయతీకి. మండలానికి లారీలను పంప గలరని కోరారు. వెంటనే లారీ ఏజెన్సీ వాళ్ళతో అదనపు కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య ను పరిష్కరించాలని కోరినారు.

నవతెలంగాణ
సిద్దిపేట
మంగళవారం | 12 నవంబర్ 2024 | www.navatelangana.com

ఇండస్ట్రీ వద్దు.. వ్యవసాయమే ముద్దు

- చౌటపల్లి రైతులు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-అక్కన్నపేట

ఇండస్ట్రీ వద్దు వ్యవసాయమే ముద్దు అంటున్నారు చౌటపల్లి గ్రామ రైతులు. అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో వ్యవసాయ ఆధారిత భూముల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని, ఈ ప్రయత్నం ప్రభుత్వం విరమించుకోవాలని రైతులు సిద్దిపేటలో కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తాతల కాలం నుంచి తాము ఈ భూమినే నమ్ముకుని బతుకుతున్నామని, దానిని మాకు కాకుండా లాక్కోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య ఇండస్ట్రియల్ పార్కు నిర్మించడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటామని అన్నారు. జీవనాధారమైన భూములు ఆక్రమించడం వల్ల అనాథలం అవుతామని, తమ పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందని పేర్కొన్నారు. అందుకే ఇక్కడ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మించాలనే ఆలోచన విరమించుకోవాలని, లేనిచో తమకు చావే శరణ్యమని స్పష్టం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చౌటపల్లి గ్రామ అఖిలపక్ష నాయకులు రైతులు ఇల్లందుల జంపయ్య, ఆవుల పెద్ద వెంకటయ్య వెల్ది రంగారావు, గాదర్ల కుమారస్వామి, సుద్దాల రాజమౌళి, గాదర్ల నాగభూషణం , చుంచు మహేష్, ఉన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబెట్టిన రైతులకు అవగహన

- తొగుట సీఐ ఎస్కే లతీఫ్, ఎస్ఐ రవికాంతరావు



నవతెలంగాణ-తొగుట

రైతులు రోడ్ల పై ధాన్యం ఆరపోసే రైతులకు అవగహన కలిగిస్తూ రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రయాణికులను ఇబ్బంది పెట్టకూడదని తొగుట సీఐ ఎస్కే లతీఫ్, ఎస్ఐ రవికాంతరావు అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామం సమీపంలో సిద్దిపేట రింగ్ రోడ్డు పై ధాన్యం ఆరబోసిన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై దాన్యం ఆరబోస్తే ప్రయాణికులు ప్రమాదాల గురి అయ్యి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రమాదాల గురైన ఎంతో మంది, అంగవైకల్యం, మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న ధాన్యం వేరే చోటికి తరలించాలని, మిగతా రైతులు ధాన్యం రోడ్లపై ఆరబెట్టవద్దని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎల్లారెడ్డి పేట ఏఈఓ నాగార్జున, రైతులు, పోలీస్ సిబ్బంది తదతరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్ పర్సన్, కమిషనర్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం 5వ వార్డు పరిధిలోని మడేలయ్య దేవాలయం ఆవరణలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి, కమిషనర్ ఎస్.నాగేందర్, ఆ వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతను పాటించి పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పోషయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, నర్సింలు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో సాధారణ సమావేశం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటేషన్, నీటి సరఫరా, విద్యుత్ దీపాల రిపేర్ గూర్చి చర్చించారు. అలాగే పట్టణంలోని వార్డుల్లో బాగు లేని సీసీ రోడ్ల మరమ్మతులు చేయించేందుకు చర్చించారు. అనంతరం పట్టణ అభివృద్ధి పనులు జరగాలని కౌన్సిల్ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, యాట కనకవ్వ, జుబేదా ఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ సందుల సురేష్, తుమ్మలపల్లి లీల, ముస్త్యాల తార, పచ్చి మడ్ల సతీష్ గౌడ్ పాల్గొన్నారు

ఘనంగా యూనియన్ బ్యాంకు వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

యూనియన్ బ్యాంకు స్థాపించి 106 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నంగునూరు యూనియన్ బ్యాంకు లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ కటికాల అనీల్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాంకు ముందు మొక్కలు నాటి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రజల డబ్బులకు బ్యాంకు భద్రత కల్పిస్తుందన్నారు. ఖాతాదారుల సేవే లక్ష్యంగా సిబ్బంది పని చేయడం జరుగుతుందని తెలిపారు. తక్కువ వడ్డీతో రైతుల నుంచి మొదలుకొని విద్యార్థుల వరకు ఋణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కస్టమరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సాయి ప్రతాప్, ఫీల్డ్ ఆఫీసర్ లక్విందర్ సింగ్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, నాయకులు దేవులపల్లి యాదగిరి, మాజీ ప్రజాప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు ు పాల్గొన్నారు

ఎస్ఐని కలసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

యాదాద్రి-భువనగిరి జిల్లా, బొమ్మల రామారం ఎస్ఐ బుగ్గ శ్రీశైలం యాదవ్‌ను మర్కుక్ బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ లతీఫ్, పాండులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

నేడు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ రోడ్డు, అయ్యప్ప గుడి, వడ్డెర కాలనీ, సుడా చౌరస్తా, లింగారెడ్డి పల్లి ఎక్స్ రోడ్డు, ఆర్టీఏ ఆఫీస్, సీసీ గార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోదారులు, పరిశ్రమల వారు తమకు సహకరించాలని కోరారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు..





నవతెలంగాణ-కొండపాక

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన సంఘటనలో దంపతులకు తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారిపై సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే ఐనాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య, లక్ష్మినర్సవ్వ దంపతులు ద్విచక్ర వాహనంపై తొగుటకు వెళ్తుండగా సిద్దిపేట వైపు నుంచి గజ్వేల్ వెళుతున్న కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో కింద పడిపోయారు. వారిద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్ లు చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన వరుణ్ తేజ్ సిద్దిపేట నుంచి బందారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా దుద్దెడ శివారులో అదుపుతప్పి డివైడర్‌కు ఢీ కొట్టుకున్నాడు. దాంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్సు సిబ్బంది మహేందర్, రమేష్ చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

సాహిత్య పురస్కారం అందుకున్న వరుకోలు లక్ష్మయ్య



నవతెలంగాణ-సిద్దిపేట

తెలుగు సాహిత్య కళా పీఠం హైదరాబాద్ వారు నిర్వహించిన "కురిమిళ్ల లలితా స్మారక విశిష్ట ప్రతిభా పురస్కారం" సిద్దిపేట జిల్లా బాల సాహిత్యంలో విశేష సేవలు చేస్తున్న సందర్భంగా బాల సాహితివేత్తలు వరుకోలు లక్ష్మయ్యకు ముఖ్య అతిథి, ప్రసార కళా ప్రవీణ డాక్టర్ ఓలేటి పార్వతీశం చేతులమీదుగా రవీంద్ర భారతిలో అందుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కా రామదాస్, కురిమిళ్ళ నరసింహ గౌడ్, బద్దం ధనంజయ గౌడ్, మామిళ్ళ వెంకట లోకనాథం, బతుకమ్మ రాజశేఖర్‌లు పాల్గొన్నారు. వరుకోలు లక్ష్మయ్య పురస్కారం అందుకోవడం పట్ల సిద్దిపేట కవులు ఐతా చంద్రయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ల రాజేశం, సింగీతం నరసింహారావు, సరస్వతి రామ శర్మ, ఎడ్ల లక్ష్మి, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, జడ్పిహెచ్ఎస్ బక్రిచెప్యాల ప్రధాన ఉపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఆరోగ్యంతో మృతి చెందిన కుమ్మరి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి. అదేవిధంగా ఏ టు జెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జుబేర్ పాషా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట నాయకులు బీ ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాలరాజ్, తాజా మాజీ ఎంపీటీసీ హరిబాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి, తాజా మాజీ వార్డు సభ్యులు శ్రీరామ్, అనిల్, నరేందర్, శ్రీను, బీఆర్ఎస్ నాయకులు తూర్పుంటి లక్ష్మణ్, ఉన్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధం
- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

గత ప్రభుత్వం నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల వలన అనేక గ్రామాలు ముంపునకు గురైనవని ఆ గ్రామాల నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీలు, పరిహారాలు, సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఎన్నికలకు ముందు నిర్వాసితులకు ఎన్నో హామీలు ఇచ్చిన కొత్త ప్రభుత్వం వెంటనే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ భూముల పెండింగ్ పరిహారాలు ఇండ్లకు, ఇండ్ల ముందు గల స్థల ఆవరణకు సంబంధించిన పరిహారాలు, కుటుంబ సభ్యుల ప్యాకేజీలు, ఇండ్లు, ప్లాట్లు,18 ఏండ్లు నిండిన యువతీ, యువకులకు ప్యాకేజీ, ఓపెన్ ప్లాట్స్, 65 ఏండ్లు పైబడి ఉన్న వృద్ధులకు ప్యాకేజీ రానివారున్నారన్నారు. కాలనీలో కుటుంబ సభ్యులు చనిపోతే సాంప్రదాయ ప్రకారం దహన సంస్కారాలకు స్మశాన వాటికలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. నిర్వాసితులు గ్రామం ఖాళీ చేసి వచ్చినప్పుడు రవాణా సౌకర్యాల ఖర్చు వెంటనే నిర్వాసితులందరికీ ఇచ్చే విధంగా చూడాలన్నారు. కాలనీలోని ప్రధాన రహదారుల మరమ్మత్తులు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, మహిళకు 20 లక్షల వడ్డీ లేని రుణాలు,ఉపాధి హామీ పనులు అమలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించాలని అధికారులు చర్యలు తీసుకొని పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో నిర్వాసితులతో కలిసి ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, సందబోయిన ఎల్లయ్య, గోడ్డు బార్ల భాస్కర్, పార్టీ నాయకులు బండ్ల స్వామి, సంధింటి రంగారెడ్డి, జాలిగాపు శిరీష, కర్ణకంటి వెంకట చారి, ఇప్పకాయల శోభ, బక్కెల్లి బాలకిషన్, మల్లేశం గణేష్ , నిర్వాసితులు పాల్గొన్నారు.

దళిత మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

-నిధితుడు కుంట భాస్కర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
-ప్రియాంక కుటుంబానికి మూడెకరాల భూమిని కేటాయించాలి
-కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్



నవతెలంగాణ-మర్కుక్

ప్రియాంక మృతికి కారణమైన కుంట భాస్కర్ పై ఎస్సీ ఎస్టీ అత్యాచారం అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాల కిషన్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మను చౌదరిని కలసి నిందితున్ని పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లిలో దళిత వివాహిత ప్రియాంక ఇటీవల అదే గ్రామానికి చెందిన కుంట భాస్కర్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుందని, మృతురాలుకు ఇద్దరు కూతుర్లు ఉన్నారని పెద్ద పాప భవ్యశ్రీ (2) చిన్న శరణ్య (5 నెలలు) ఉన్నారని తెలిపారు. మృతురాలు కుటుంబానికి 3 ఎకరాల భూమిని కేటాయించాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి మర్కుక్ తాసీల్దారుకు వివరాలు తెలుపాలని సూచించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, తదితరులున్నారు.

ఆఫీస్‌ను తరలించే విధానాన్ని ఉపసంహరించుకోవాలి

- సిద్దిపేటలోనే ఈపీఎఫ్ ఆఫీసును యథావిధిగా కొనసాగించాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఈపీఎఫ్ రీజినల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రావిడెంట్ ఫండ్ రిజినల్ ఆఫీస్‌ను తరలించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొవాలని కోరుతూ తెలంగాణ బీడి, సిగార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈపీఎఫ్ రీజినల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.భాస్కర్ మాట్లాడుతూ సిద్దిపేటలో ఈపీఎఫ్ రీజినల్ కార్యాలయం ఏర్పాటు చేసిన రోజు నుంచి జిల్లా పరిధిలోని వేలాదిగా పనిచేస్తున్న బీడీ కార్మికులకు, ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు ఉద్యోగులకు అందుబాటులో ఉన్నదని తెలిపారు. ముఖ్యంగా బీడీ కార్మికులు రిటైర్డ్ అయిన వారికి పెన్షన్లు అందించడం, పెన్షన్ దారులకు, ఉద్యోగులకు ఎలాంటి ఈపీఎఫ్ సమస్యలు వచ్చినా పరిష్కరించుకోవడానికి ఈ ఆఫీసు అందుబాటులో ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సిద్దిపేట, మేడ్చల్ ఈపీఎఫ్ రీజినల్ ఆఫీసులను కలిపి హైదరాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయాలనే నిర్ణయం వలన జిల్లాలోని బీడీ కార్మికులు, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ప్రాంతంలోని ఉద్యోగులందరికి అందుబాటులో ఉండే విధంగా ఆఫీసును యథావిధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ బీడి యూనియన్ నాయకులు ఇప్పకాయల.శోభ,కంపెల్లి.భాస్కర్, రమేష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త నిబంధనలతో రైతులకు ఇబ్బందులు

- సీసీఐ కొనుగోలు బంద్
- ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు



నవతెలంగాణ-గజ్వేల్

ఈసారి సీసీఐ కొత్తగా ఎల్1, ఎల్ 2, ఎల్ 3 పేరిట కొత్త నిబంధనాలను తీసుకొచ్చిందని జిన్నింగ్ మిల్లుల యజమాన్యాల సంఘం ఆందోళనకు దిగింది. ప్రత్యేకించి ఆయా జిన్నింగ్ మిల్లులో ఉన్న సౌకర్యాల మేరకు కేటగిరీలను ఇస్తుంది. తక్కువ మార్కులు వచ్చిన జన్నింగ్ మిల్లులో సీసీఐ కేంద్రాలను సక్రమంగా నడపకపోవడం, తేమశాతం కచ్చితంగా 8-12 ఉండేలా పాటించాలని సూచిస్తున్నారు. అలా చేస్తేనే కొనుగోలు జరిపి ప్రభుత్వం నిబంధనల ప్రకారం పత్తికి గరిష్ఠంగా రూ.7,521 కనిష్ఠంగా ధర రూ7,124 మద్దతు ధర చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. రైతుల వద్ద ఫేమస్ శాతం కచ్చితంగా పాటించగా ఇబ్బందిగా మారుతున్నది ఒక్కటి రెండు శాతం అటు ఇటు ఉంటే కొలువుల సక్రమంగా సాగుతాయని అసోసియేషన్ వాదిస్తుంది. దీనికి సీసీఐ రాష్ట్రస్థాయి అసోసియేషన్ కొనుగోలు నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి తర్వాత ప్రధాన పంటగా ఉన్న పత్తి కొనుగోలు ఇబ్బందిగా మారిందని చెప్పాలి. దీంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3.5 లక్షల క్వింటల పైచిలుక ప్రయివేటు, సీసీఐ, కొనుగోలులు నిలిపివేయడంతో రైతుల్లో ఉక్కింత ఆందోళనకు దారితీస్తుంది. జన్నింగు మిల్లుల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో రైతులు పత్తిని తీసుకొచ్చి తిరిగి మళ్ళీ వెళ్ళిపోతున్నారు. ఏదో ఒక ధరకు ప్రయివేట్ వ్యక్తులకు విక్రయించి వెళ్తున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో..

ఉమ్మడి జిల్లాలోని సిద్దిపేటలో 24, సంగారెడ్డిలో 20, మెదక్‌లో2 , మొత్తం 46 మిల్లులు ఏర్పాటు చేశారు. ఈ సీజన్ లో సీసీఐ కేంద్రాల మార్చి రైతుల వద్ద పత్తి కొనుగోలు చేయడం ప్రారంభించారు. రైతుల వద్ద సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జన్నింగు మిల్లుల యజమానులు క్వింటల్కు సీసీఐ ప్రమాణాల ప్రకారం 34 కిలోలకు పైగా దూదిని, మరో 65 కిలోల వరకు గింజలను వేరు చేసి ఇస్తారు. మిగతాది దూదిని బేలుగా తయారుచేసి ఇచ్చినందుకు జన్నింగ్ మిల్లు చార్జి పేర బిల్లుల యజమానులకు కొంత చార్జి ఇస్తారు. ఇప్పుడు కొత్త నిబంధనలు తీసుకురావడంతో రైతులు ఏం చేయాలో ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

98 ప్లాట్లలో 9 ప్లాట్లు మాత్రమే సేల్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన ప్లాట్ల వేలానికి స్పందన కరువైంది. 98 ప్లాట్ల వేలానికి గాను కేవలం ఏడుగురు మాత్రమే వేలం పాటలో పాల్గొనగా అందులో ఒక్క సభ్యుడే మూడు ప్లాట్లు మరో వ్యక్తి రెండు ప్లాట్లను దక్కించుకోగా మిగిలిన వారు ఒక్కో ప్లాట్ చొప్పున దక్కించుకున్నారు. కాగా ప్లాట్‌ల వేలంలో అత్యధికంగా గజం రూ.6600లకు ఉండ్రాయి గ్రామానికి చెందిన గుండెల్లి లింగం పాడగా రూ. 5700లకు పలువురు ప్లాట్లను దక్కించుకున్నారు. ముండ్రాయి గ్రామానికి చెందిన గుండెల్లి లింగం 1, 53, 101ప్లాట్లను ఒక్కడే వేలం పాటలో దక్కించుకోగా, తండ్రి కూతుర్లు అయిన అనంతుల వీరన్న, అనంతుల నిఖిల లు ఫ్లాట్ నెంబర్ 95, 96 లను రూ.5700 చొప్పున వేలంపాటలో దక్కించుకున్నారు. వీరితోపాటు రాగుల రవీందర్ ప్లాట్ నెంబర్ 59 ని రూ. 5700కు, ఓజ్జల జయంతి ఫ్లాట్ నెంబర్ 58 ని రూ.5700కు, చామల ప్రశాంత్ ప్లాట్ నెంబర్ 100 ను రూ.5700కు, పెండెం శశికాంత్ ఫ్లాట్ నెంబర్ 97ను 5700కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సుడా వైస్ చైర్మెన్ అశ్రిత్ కుమార్ మాట్లాడుతూ వేలంపాటలో ప్లాట్లను దక్కించుకున్న వారు వారం రోజుల్లోగా 25 శాతం అమౌంట్ కట్టాలని, మిగిలిన అమౌంట్ ను 60 రోజుల్లో పూర్తిగా కట్టాలని, మొత్తం అమౌంట్ ను ఒకే వారంలోపు కడితే మూడు శాతం రీబెట్‌ను అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 20న మళ్ళీ వేలంపాట నిర్వహించనున్నట్లు, ఆసక్తి కలిగిన వారు సుడా ఆఫీసులో సంప్రదించాలని కోరారు.

-సుడా ఆఫీస్ వద్ద భూబాధితుల నిరసన

సుడా ఆఫీసులో సుడా వెంచర్‌కి సంబంధించిన వేలంపాట జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న మిట్టపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ సతీష్, అఖిల్ గౌడ్‌లు వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి చేరుకొని సుడా వెంచర్‌కు సంబంధించి తమకు ఎలాంటి పరిహారం అందించలేదని, అక్కడి భూములతో సంబంధం లేని వ్యక్తులకు ప్లాట్లను ఇవ్వడంతో పాటు పరిహారము ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసన చేశారు.

ఆన్ లైన్‌లో డాటా ఎంట్రీ చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు



నవతెలంగాణ-నంగునూరు

కులగణన సర్వేను పూర్తి చేసి, అట్టి వివరాలను ఆన్ లైన్‌లో డాటా ఎంట్రీ చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారిణి, మండల ప్రత్యేకాధికారిణి దేవకీ దేవి పేర్కొన్నారు. సోమవారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన అభ్యర్థులకు కులగణన సర్వే వివరాలను ఆన్ లైన్ డాటా ఎంట్రీ చేయడం పై తహశీల్దార్ జి.సరితతో కలిసి శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన అభ్యర్థులకు ఆన్ లైన్ డాటా ఎంట్రీ చేస్తున్న క్రమంలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. డాటా ఎంట్రీ సమయంలో బంధువుల, స్నేహితుల వివరాలను మార్చి డాటా ఎంట్రీ చేయడం గానీ, సర్వేకు సంబంధించిన ఫారమ్‌ను ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం గానీ చేయకూడదని హెచ్చరించారు. ఇచ్చిన సమయంలో ఎక్కువ డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఎలాంటి ఆత్రుతకు పోవద్దని, ఆత్రుతలో తప్పులకు దారి తీసే చాయిస్‌లు ఎక్కువగా ఉంటాయని, ఎలాంటి చిన్నపాటి పొరపాటుకు కూడా తావి లేకుండా డాటా ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ సమయంలో ఏదైనా ఫారంలో పూర్తి వివరాలను నింపని యెడలా, అట్టి వాటిని పక్కన పెట్టి, సంబంధిత ఎన్యూమరేటర్లకు సమాచారం అందించాలని చెప్పారు. కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన అభ్యర్థులు ఎవరైనా ఉంటే డాటా ఎంట్రీ చేసేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీఓ ప్రభాకర్ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు లింగం, జయసూర్య, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ సత్యనారాయణ, ఏపిఎం మహిపాల్, ఏఎస్ఓ కె.సంతోష్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- గ్రూపులు ఏర్పాటు చేసి పీఎఫ్ డబ్బులు జమ చేయాలి
- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్





నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

సిద్దిపేట మున్సిపల్‌లో పనిచేస్తున్న డైలీ వైజ్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించి, వారికి గ్రూపులు ఏర్పాటు చేసి పీఎఫ్ డబ్బులు జమ చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ కార్మికుల సమస్యల పైన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ఏఓ రెహమాన్‌కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపల్‌లో గత ఆరేండ్ల క్రితం 80 మంది కార్మికులని డైలీ వేజ్ కింద మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం చేసి రూ.12వేలు వేతనం ఇస్తామని చెప్పి వారిని పనుల్లో పెట్టుకున్నారు. మున్సిపల్‌లో దాదాపు 300 మంది కార్మికులు ఉంటే 220 మందికి రూ.16,500 ఇస్తున్నారు. 80 మందికి రూ.10వేలలోపే అని వారిని శ్రమ దోపిడికి గురి చేస్తూ జీతాలు సరిగ్గా ఇవ్వకుండా, గ్రూపులు చేయకుండా పీఎఫ్ డబ్బులు జమ చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వారికి గ్రూపులు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఏపీఎం, సీసీలపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

మహిళ వీఓఏల పట్ల వేధింపులకు పాల్పడుతున్న జగదేవపూర్ మండల ఐకేపీ ఏపీఎం, సీసీలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా ప్రజావాణిలో సీఐటీయూ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండల వీఓఏలతో కలిసి సోమవారం కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసిన అనంతరం వారు మాట్లాడుతూ మహిళ వీఓఏల పట్ల ఏపీఎం, సీసీలు కక్షగట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి పనులు లేకున్నా పిడి సమావేశాలు ఉన్నాయని, వ్యక్తిగతంగా ఫోన్‌లు చేస్తూ ఐకేపీ కార్యాలయానికి రావాలని, లేకుంటే పై అధికారుల దృష్టికి తీసుకుపోతామని భయాభ్రంతులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెలవుపై వెళ్లిన ఏపీఎమ్ కిరణ్ కుమార్, సిసి రమేష్ రెడ్డి అలాగే సీసీ బాబు తమకు సమాచారం లేకుండా ఎలా వెళ్లుతారు. ఎక్కడికి వెళ్తున్నారు, లైవ్ లోకేషన్ పెట్టాలని అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా అందించే బ్యాంకు లోన్ ప్రతి నెల డబ్బులు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. వెంటనే పిడి స్పందించి వారిని జగదేవపూర్ మండలం నుంచి బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర కనకయ్య, బిక్షపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూదర్శన్, వినోద కళ్యానీ, జేహధ, హరిత, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మండల కార్యదర్శిగా రవికుమార్ రెండోసారి ఏకగ్రీవం

- సిద్దిపేటఅర్బన్ మండలం మహాసభలో ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సీపీఐ(ఎం) సిద్దిపేటఅర్బన్ మండల మహాసభలో మండల కార్యదర్శిగా చొప్పరి రవికుమార్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని ఆయనే తెలిపారు. మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతిని ఓధులకు ధన్యవాదాలు తెలిపారు. మండల పరిధిలో ఉన్నటువంటి ప్రజలు, కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు అసంఘటితరంగా కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల వర్గాల సమస్యలపై రాబోయే కాలంలో పోరాటాల రూపకల్ప చేయడానికి ఈ మహాసభల్లో నిర్ణయాలు చేయడం జరిగిందని వాటికనుగుణంగా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ మహాసభల్లో పలు రకాల తీర్మానాలు చేశారు. నూతన మండల కమిటీ 13 మందితో ఎన్నుకో న్నారు. కమిటీ సభ్యులు యాదగిరి, పద్మ, మదు, నగేష్, క్రిష్ణ, తౌటి వెంకటేశం, కొండం సంజీవ్ కుమార్, దండు లక్ష్మి బెల్లి రాజమణి, చెప్యాలా బాలమణి, రాజనర్సు ఒకరు కో ఆప్షన్ లోన్ ఎన్నుకోన్నారు. ఈ కమిటీ రాబోయే కాలంలో అర్బన్ మండల పరిధిలోని 43 వార్డుల సమస్యలతో పాటు 12 గ్రామాల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని వారు తెలిపారు.

నిర్వాసితులకు పరిహారం కోసం వినతి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో నిర్మించిన మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు రావల్సిన పరిహారం వెంటనే అందజేయాలని సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు రావల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, డబుల్ బెడ్రూం ఇల్లు రిజిస్ట్రేషన్ , ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి సమస్యలను గురించి కలెక్టర్‌కి తెలియజేశారు. నిర్వాసితులను గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీకి తరలించి నాలుగేండ్లు గడిచినా ఇప్పటి వరకు స్మశాన వాటిక నిర్మాణం చేపట్టలేదని, వెంటనే స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే మల్లన్న సాగర్ నిర్వాసితులకు రావల్సిన పరిహారాలను చెల్లించని యెడల కలెక్టర్ కార్యాలయంలో ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సజ్జని కుమారి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు గూడెం పద్మా, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ, మల్లన్న సాగర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.



గరిష్ట ధర పొందేల నాణ్యత పాటించాలి



నవతెలంగాణ-బెజ్జంకి

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో గరిష్ట ధర పొందేల పత్తిలో రైతులు నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. సోమవారం మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులోని లక్ష్మి కాటన్ మిల్ యందు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అయా గ్రామాల బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణంలో నూతన అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన రాంసాగర్‌లో పంచాయతీ కార్యలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ, వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్, నాయిబ్ తహసీల్దార్ గోపాల్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నిర్మాణ, పార్టీ నాయకులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, సీసీ అధికారులు పాల్గొన్నారు.

జీవితంలో పాఠశాల దశ కీలకం

- తొగుట సీఐ లతీఫ్



నవతెలంగాణ-కొండపాక

ప్రతి వ్యక్తి జీవితంలో పాఠశాల దశ ఎంతో కీలకమైందని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. కొండపాక కేజీబీవీ పాఠశాలలో సోమవారం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పలు అంశాలపై సూచనలు చేశారు . పట్టుదలతో అంకితభావంతో అనుకున్నది సాధించాలన్నారు. విద్యార్థి దశ జీవితంలో మళ్లీ ఎప్పుడు రాదన్నారు. ఏం సాధించాలన్నా ఇప్పటి నుంచే ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాలపై, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్ ,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



-ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చినారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం కనీస వేతనములు అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా చేయకపోవడం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తపరిచారు. ఆశా వర్కర్లము, వైద్య ఆరోగ్య శాఖలో గత 18ఏండ్లుగా ప్రజలకి, వైద్య ఆరోగ్య శాఖకి మధ్య వారదులుగా పనిచేస్తున్నామన్నారు. డిపార్టుమెంట్ చెప్పిన ప్రతి పని చేస్తున్నమన్నారు. జిల్లాలో ప్రతి ఆశ సుమారుగా 8 గంటలు పని చూస్తున్నారని తెలిపారు. ప్రతి నెలకు పారితోశకం నెలకు రూ. 9750 మాత్రమే ఇస్తున్నారు. పెరుగుతున్న ధరలకి అనుగుణంగా మాకు జీతాలు పెంచడం లేదు అని తెలిపారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్టు రూ.18వేలు నెల జీతంగా ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌ను, ఆశల జీతాల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు త్వరగా పరిష్కరించాలని అన్నారు. డిమాండ్లు 1. రూ.18 వేలు జీతం ఇవ్వాలి. 2.ఉద్యోగ భద్రత కల్పించాలి, 3) కొత్త ఆశ నియామకం చేయాలి, 4) ఏఎన్ఎం. జీఎన్ఎమ్ పోస్టుల్లో ఆశలకి వెయిటజీ మార్కులు వర్తింపు చెయ్యాలి, 5) సహజ, ఆక్సిడెంటల్ మరణం పొందిన ఆశకుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి, 6) హెల్త్ కార్డు ప్రభుత్వ వెంటనే అందజేయాలి, 7) ప్రభుత్వ పథకాలు ఆశలకి వర్తింప చేయాలి, 8) గతంలో ఇచ్చిన మొబైల్స్ ప్లేస్‌లో కొత్తవి ఇవ్వాలి, 9) నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలి, 10) లెప్రసీ, టీబీ, పల్స్ పోలియో డబ్బులు కూడా చెల్లించాలి. వివిధ డిమాండ్లతో జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చినారు

నిరంతర సాధనతోనే విజయం



నవతెలంగాణ-కొండపాక

నిరంతర సాధనతోనే విజయాలు సాధించవచ్చని కొండపాక మండలం బందా రం ఉన్నత పాఠశాల ప్రధానో పా ధ్యాయులు రామచం ద్రం అన్నారు. పాఠశాలకు చెందిన లక్ష్మీప్రసన్న వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆమెను సోమవారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా అంకిత భావంతో నిరంతర సాధన చేస్తే విజయం వరిస్తుందన్నారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీల పాల్గొనేందుకు రవాణా ఖర్చులకు రూ.వెయ్యిను వారితో అందజేశారు. అలాగే ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి స్పోర్ట్స్ షో బహుకరించగా రమేష్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థి కావాల్సిన ఇతర ఖర్చుల కింద నగదును అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, బాల కనకయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సైక్లింగ్‌కు విద్యార్థినులు



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాదులో జరిగిన ట్రాక్ నేషన్ తెలంగాణ స్టేట్ పోటీల్లో నేషనల్ సైక్లింగ్ పోటీలకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు రిజ్వానా బేగం, డి.వర్షితలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో ప్రధానోపాధ్యాయులు నీలగంటి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్ పాతూరి సుజాతలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వీరు నవంబర్ 12 నుంచి 20 వరకు తమిళనాడులోని చెన్నై నగరంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని, మరో కేటగిరి ఆదివారం జనగామలో జరిగిన రోడ్డు నేషనల్ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో ఎన్నికై డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి రోడ్ నేషనల్ సైక్లింగ్ పోటీల్లో పి.అంకిత, ఎస్.సాయి ప్రసన్న, ఏం.లిఖితలు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయుల ఉదయశ్రీ, కోట ప్రభు, శ్రీనివాస్ గౌడ్, అంజిరెడ్డి, మల్లయ్యలు అభినందించినారు.

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా రవితేజ

నవతెలంగాణ-సిద్దిపేట



ఆదివారము సాయంత్రం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో తెలంగాణ ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా గుండు రవితేజ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారని, వారికి చేనేత మగ్గంపై నేసిన గొల్లభామ వస్ కోర్ట్ తయారు చేయించి ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రి మాట్లాడుతూ చిత్రపురి కాలనీలో ఇండ్లు కేటాయిస్తామని, అదేవిధంగా చిన్న సినిమాలకు థియేటర్లు ఇప్పించే విధంగా కృషి చేస్తానని అన్నారని తెలిపారు. నాకు ఈ పదవి ఇచ్చిన తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మెన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఆధ్వర్యం లో నిరుపేద కుటుంబానికి చెందిన నిత్యశ్రీ వివాహనికి అయిత శ్రీనివాస్ అన్నపూర్ణ దంపతుల సహకారంతో పుస్తె మట్టెలు అందించినట్లు వాసవి క్లబ్ జోన్ చైర్మెన్ చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చకిలం రవి, కోశాధికారి ఇల్లెందుల నాగేందర్, పీఆర్వో సోమ దుర్గయ్య, అయిత శంకర్, నాగరాజ్, హరి కిరణ్, శివ సంతోష్ పాల్గొన్నారు.

ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతని స్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయా లంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సమస్యల పరిష్కరానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 77 ఫిర్యా ఓదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్క ఓరిం ఓచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అందులో కొన్ని 1. చౌటుపల్లి గ్రామం పక్కన పేట మండలం వ్యవసాయం సాగు చేస్తున్న భూములలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నం ప్రభుత్వం విరమించుకోవాలని 2. దివ్యాంగుల సంక్షేమ సంఘం డిఎస్ఎస్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణ కాలకుంట కాలనీలో కమ్యూనిటీ హాల్ లో కిచెన్ సెట్ నిర్మాణం మరి నీటి వసతి బోర్ వెల్ గురించి నిధులు మంజూరు చేయాలని.అదేవిధంగా ఎలక్ట్రిసిటీ పెండింగ్ బిల్లులు క్లియరెన్స్ జీవో 55 ప్రకారం జిల్లా సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేసినారు.

అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖ వారి అధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు సమావేశ మందిరంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన సుదీర్ఘ కాలం పని చేశారని ఆయన ఆశించిన విధంగా దేశీయ విద్యరంగాన్ని వికసింపచేయడానికి గట్టి చర్యలు అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ నాగ రాజమ్మ వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రేవంత్ సర్కార్ కు కౌంట్ డౌన్ మొదలైంది

- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్ షో
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కు కౌంట్ డౌన్ మొదలైందని ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ప్రారంభమైందని కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్ షో అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త రాజారాం మధు సోదరుడు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజారాం మధు సోదరుడు రాజారాం అకాల మరణం బాధాకరమని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో సీఎం సొంత నియోజకవర్గంలోనే కలెక్టర్, ఆర్డీవో ఇతర అధికారులపై దాడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రజలు ప్రభుత్వం మీద వ్యతిరేకతతో అధికారుల మీద దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా..? ఈ దాడులకు ఎవరు బాధ్యతవహిస్తారు.? 4వేల పెన్షన్ లేదు, కేసీఆర్ కిట్టు లేదు, కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం లేదు. ఇలా వారు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదన్నారు. ఇప్పటి వరకు రైతు భరోసా ఎగ్గొట్టారు. రుణమాఫీ పూర్తి చేయలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. పత్తి కొనుగోలు కోసం సీసీఐ ప్రారంభించి వెళ్ళారు. సీసీఐ వాళ్ళతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ప్రజల పక్షాన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్లు కరుణాకర్, తిరుపతి నర్సింలు, రామచంద్రం గౌడ్, గ్రామ అధ్యక్షులు బాల్ నర్స్, నాయకులు సత్యం, ఇప్ప దయాకర్, యాదగిరి గౌడ్, జగపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

నవతెలంగాణ-జోగిపేట



ఆర్టీసీ బస్సు లేకపోవడంతో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. వెంటనే బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ జోగిపేట బస్టాండ్ ప్రధాన రహదారిపై విద్యార్థులు సోమవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ డిపో నుంచి జగిర్యాల మీదుగా జోగిపేటకు ఆర్టీసీ బస్సు ఉదయం, సాయంత్రం నడపాలని కొన్ని నెలలుగా నారాయణఖేడ్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేసినా.. పట్టించుకోకపోవడం లేదన్నారు. ఆర్టీసీ బస్సు లేకపోవడంతో సమయానికి కళాశాలలకు రాలేకపోతున్నామని, సాయంత్రం పూట కూడా బస్సులు లేకపోవడంతో రాత్రి ఆలస్యం అయ్యాక ఇంటికి వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి విద్యార్థుల కోసం బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాగా ధర్నాతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న జోగిపేట సీఐ అనిల్ కుమార్ అక్కడికి వచ్చి విద్యార్థులకు, నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు రజనీకాంత్, నాయకులు మధుసూ దన్, సాయి కిరణ్, మహేష్, అజయ్, శివాజీ ు పాల్గొన్నారు.

పేటెంట్లు, కాపీ రైట్ కలిగి ఉండడం ఉత్తమం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఔషధ తయారీ సంస్థలు తమ ఉత్పత్తులకు పేటెంట్లు, కాపీరైట్‌లను కలిగి ఉండడం ఉత్తమమని ఫార్మాసూ ్యటికల్ టెక్నాలజీ విశిష్ట ఆచార్యుడు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అకాడెమి యాకు స్వతంత్ర సలహాదారు డాక్టర్ ఉమేష్ వి. బణాకర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో సోమవారం ఆయన 'మేథో సంపత్తి హక్కులు: ఐపీలో కెరీర్' అనే అంశంపై ఉదయం, 'విచ్ఛేద పద్ధతులు: సవాళ్లు' అనే అంశంపై భోజనానంతరం ఆయన ఆతిథ్య ఉపన్యాసాలు చేశారు. మేథో సంపత్తి హక్కుల ప్రాథమిక అంశాలు, వాటి రకాలు, వాటి కోసం దరఖాస్తు చేసే పద్ధతులకు డాక్టర్ ఉమేష్ వివరించారు. పేటెంట్లు, కాపీరైట్ లను కలిగి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా విశదీకరించారు. కాపీరైట్లను ఉల్లంఘించడం, పేటెంట్ల నిబంధనలను ఉల్లఘించడం వంటి అనేక ఉదాహరణలను ఆయన ఉటంకించారు. ఈ రంగంలోని వివిధ కెరీర్ ఎంపికలపై ఫార్మసీ విద్యార్థులకు ఆయన లోతైన అవగాహన కల్పించారు. విచ్ఛేద పద్ధతులు, సవాళ్లపై మాట్లాడుతూ రద్దు యొక్క ప్రధాన సూత్రాలను, వెంటనే విడుదల చేసిన ఔషధాలపై నిర్వహించిన రద్దు అధ్యయనాలు, వీటిని అమలు చేయడంలో పరిశోధకులు ఎదుర్కొనే సవాళ్లను డాక్టర్ ఉమేష్ విడమరచి చెప్పారు. తొలుత, గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ అతిథిని స్వాగతించి, పరిచయం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్. కుమార్, అతిథిని సత్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫార్మసీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్య దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

స్వతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్) జయంతి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజాద్ జయంతి నిర్వహించడం సంతోషకం మన్నారు. అప్పట్లో ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. డైరెక్టర్ వహీద్ తంజిముల్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్, కౌన్సిలర్ సమీర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గుంటుకు శీను, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, అజ్గర్, తదితరులు పాల్గొన్నారులి

గజ్వేల్: స్థానిక గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని కళాశాల ఇన్చార్జి ప్రిన్స్‌పాల్ గణపతి రావు తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కళాశాలలో అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్.వెం కటేష్, అధ్యాపకులు డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ ఎస్.మహేందర్, డాక్టర్ వై.రామ చంద్రం, డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, లక్ష్మీనరసయ్య డాక్టర్ పెద్దిరాజు, డాక్టర్ టి.కవిత తదితర అధ్యాపకులు విద్యారులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి :అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భూంపల్లిలో జాతీయ విద్యా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొట మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినమైన నవంబర్ 11ను జాతీయ విద్యా దినోత్సవంగా చేసుకుంటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్ మాట్లాడుతూ ఆజాద్ స్వాతంత్ర సమర యోధుడిగా, విద్యాశాఖ మంత్రిగా దేశాబి. వృద్ధికి చేసినటు వంటి సేవలను పిల్లలకు తెలియజేస్తూ అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించా మన్నారు.

ఈపీఎఫ్ ఆఫీసును యథావిధిగా కొనసాగించాలి

- తరలించడానికి కారణం ఎంపీ రఘునందన్ రావు కార్మిక వర్గానికి చెప్పాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రావిడెంట్ ఫండ్ రిజినల్ ఆఫీస్‌ను తరలించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోని, యథావిధిగా కొనసాగించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈపీఎఫ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రీజినల్ కమిషనర్ అన్వేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ సిద్దిపేటలో ఈపీఎఫ్ రీజినల్ కార్యాలయం ఏర్పాటు చేసిన రోజు నుంచి జిల్లా పరిదిలోని లక్ష మందికి పైగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు మున్సిపల్ రంగం, బీడీ కార్మికులు, పరిశ్రమ కార్మికులు షాపింగ్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు ఉద్యోగులకు అందుబాటులో ఉన్నదని తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ కార్మికుల వారికి పెన్షన్లు జమ చేయడం వాటిని తీసుకోవడం నిరక్షరాశులయిన కార్మికులకు అందుబాటులో ఉండేది కానీ ప్రభుత్వం తీరు వల్ల ఈ ప్రాంత కార్మికులకు తీరని నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ రఘునందరావు కేంద్ర ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ మరి కేంద్ర ప్రభుత్వ సంస్థలు తరలిపో తుంటే ఏం చేస్తున్నారని అన్నారు. ఓట్లు వేసి గెలిపిస్తే కార్మికుల నోటి పై మట్టి కొడతారా అని ప్రశ్నించారు. ఈ ప్రాంత కార్మిక వర్గంపై ప్రేమ ఉంటే పీఎఫ్ కార్యాలయం తరలించడానికి వెంటనే ఆపాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు దొబ్బెడ రాజయ్య, నరసమ్మ, రాజు, బాలయ్య, బాలరాజు, పాల్గొన్నారు.

నేషనల్ హ్యాండ్ బాల్ క్రీడలకు రేబర్తి విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-మద్దూరు



ఈనెల 25 నుంచి 29 వరకు చత్తీస్గఢ్ రాష్ట్రంలోని మహాసముద్ర జిల్లాలో జరిగే 68వ ఎస్‌జీఎఫ్ జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు మండలంలోని రేబర్తి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న భార్గవి, నేషనల్ మీట్ హ్యాండ్ బాల్ కు ఎంపికైనట్ల ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరదరాజు, సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు హుస్నాబాద్‌లో జరిగిన అండర్ 14 ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ హ్యాండ్ బాల్ మీట్‌కు ఎంపికైనట్లు తెలిపారు. భార్గవి ఎంపిక కావడానికి కృషిచేసిన పీఈటీ ఎండి రఫర్ ఉమర్‌లను అభినందించారు. భార్గవిని ఉపాధ్యాయులు చంద్ర భాను, శిరీష, సంపత్, చంద్రారెడ్డి, నరసింహులు, రవి, మల్లేశం, శ్రీనివాసరెడ్డి, ప్రశాంత్, కవిత, తిరుమలేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ నిర్మల, ఆర్ఐ గొడుగు రమేష్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌లు అభినందించారు.

రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-తొగుట



విద్యార్థులు విద్యతోపాటు ఆటల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని జెడ్పీహెచ్‌ఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ హెడ్మాస్టర్ కరీముద్దీన్ అన్నారు. సోమవారం రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయిన పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా తరపున వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో బి.అక్షిత, ఎస్.పవిత్ర, ప్రతిభ కనబరచారన్నారు. అండర్ 17 వాలీబాల్ బాల బాలికల విభాగంలో స్వామి నాయక్, కావ్య, ఇందు, దీక్షేశ్వరి ఎంపికయ్యారన్నారు. వీరు శనివారం జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపికలో భాగంగా చేగుంటలో నిర్వహించిన పోటీల్లో తమ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి ఎంపికయ్యారన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు నీరుడి ఆండాలు, విద్యార్థులను అభినందించారన్నారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలు మెదక్ జిల్లా చెగుంటలో ఈ నెల 17వ తేది నుంచి జరగనున్నాయన్నారు. ప్రస్తుతానికి ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-నంగునూరు





చిత్ర లేఖనం, వచన కవితా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తు చిత్రలేఖన పోటీలో మండలం రాజగో పాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఎ. వైష్ణవి విజేతగా నిలిచారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిం చిన ఈ పోటీలో వైష్ణవి తన ప్రతిభతో ఉత్తమశ్రేణిలో నిలిచింది. ఈ అవార్డును నవంబర్ 15న హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో జరిగే బాలల సాంస్కృతికోత్సవంలోజ్ఞాపిక, ప్రశం ఓసా పత్రం అందుకోనుంది. ఇదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కె. వినీత్ తెలం గాణ సారస్వత పరిషత్తు నిర్వహిం చబడిన వచన కవితా పోటీలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనక య్య, తెలుగు ఉపా ధ్యాయిని లలిత, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ లక్ష్మి, సభ్యులు వైష్ణవి, వినీత్‌లను అభినందించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-రాయపోల్



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి విద్యార్థులు ఎంపికయ్యారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, సుధాకర్ రెడ్డి పిడి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్- 14 బాలబాలికల విభాగంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేశారు. రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కే. సాయికుమార్, జి. సౌమ్య, వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి వేముల విజయ్ ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు.ఈ నెల 16 నుంచి 18 వరకు మెదక్ జిల్లా చేగుంట ఆదర్శ పాఠశాలలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో వారు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్, సుధాకర్, అనిల్ కుమార్, మోహన్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు కుమ్మక్కై తప్పుడు ప్రచారం

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనాపై బీజేపీ, బీఆర్ఎస్ తప్పుడు ప్రచార చేస్తూ ప్రజల్లో అపోహలు నింపుతున్నారని మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీర్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ కులగణనతో రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ, ఎస్సీలకు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికపరంగా అన్ని విధాలుగా సమ న్యాయం చేసే విధంగా ఉంటుందన్నారు. సామాన్య ప్రజలకు సంబంధించిన ఆర్థిక స్థితిగతులను వారికి రావాల్సిన కావాల్సిన పథకాల గురించి రేపు రాబోయే బడ్జెట్లో వారికి కేటాయించాల్సిన ఆర్థిక వనరుల విషయంలో సరైన సమాచారం ఉందన్నారు. కుల గణన విషయంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కూడా ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వహీద్ ఖాన్, సీనియర్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్, ఉడెంశ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, అజ్గర్ కొడకండ్ల బాలు, డప్పు గణేష్, ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు ఎలక్ట్రానిక్ వాహనాలు దోహదం

నవతెలంగాణ-చేర్యాల



పర్యావరణ పరిరక్షణ, వాతవరణ కాలుష్య నివారణకు ఎలక్ట్రానిక్ వాహనాలు ఎంతో దోహదపడతాయని కారింగుల మహిపాల్ గౌడ్ అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలో ఎలక్ట్రానిక్, ఎన్ కె మోటార్ బైక్స్ షోరూంను సోమవారం మద్దూరి కర్ణాకర్ రెడ్డి కలిసి మహిపాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణ కోసం పొగ లేని వాహనాలను ప్రజలకు తక్కువ ధరకు అందుబాటులో అందించేలా కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్తో రీచార్జ్ చేసుకొని రాకపోకలకు ఎలక్ట్రానిక్ బైకులు ఎంతో దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల నాగరాజు, వనమైన వెంకటేష్ గౌడ్, గంగం బుచ్చిరెడ్డి, జంగిటి రాజు, తాడెం యాదగిరి, కూస వేణు, మల్లిగారి బిక్షపతి, సుంకరి బాపురాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

-కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

కాంగ్రెస్ కార్యకర్తలకు వారి కుటుంబాలకు కష్టసుఖా లలో అండగా ఉంటామని ఎవరు కూడా అధైర్య పడవద్దని ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం ముంగిస్ పల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కొనింటి రాజు తండ్రి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాజు తండ్రి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొప్పెట సుధాకర్, నాయకులు కిష్టారెడ్డి, మహేష్ యాదవ్, ఎన్ఎస్యుఐ నాయకులు కరుణాకర్, లింగారెడ్డిపల్లి, పాల్గొన్నారు

గ్రామాల్లో ఈజీఎస్ పనుల ఆడిట్



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గ్రామా ల్లో ఈజీఎస్ 2023-2024కి గాను చేపట్టిన ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ ప్రారంభమైంది. ఈ మేరకు సోమవారం డిఆర్పీలు పనుల జరిగిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆడిట్ చేపట్టారు. ఈజీఎస్ పనుల్లో కొలతలు వాగులో పూడికతీత, ఇంటింటికి వెళ్లి కూలీల డబ్బులు వచ్చాయా.. జాబ్ కార్డు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో టీఏలు ప్రవీణ్ కుమార్, డీఆర్పీలు రమేష్, అంజి ఉన్నారు..

కర్బుజ కాయ మీద మహాశివుని చిత్రం

నవతెలంగాణ-గజ్వేల్



కార్తీక సోమవారం సందర్భంగా మహా శివుని చిత్రాన్ని కర్బుజ కాయను ఉపయోగించి అత్యంత అద్భుతంగా మహా శివుని రూపాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన భక్తిని చాటుకున్నారు కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏండ్ల నుంచి భగవంతుని చిత్రాలు ఇన్నో భక్తితో చిత్రించానన్నారు. కోటి పుణ్యాల ఫలితం కార్తీక మాసం అని అందరు దీపారాధన చేయాలని కోరారు. శివ కేశవులకు సమానమైన మాసం కార్తీక మాసం అన్నారు.

ఆర్డీఓను కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళను సోమవారం బీజేపీ గజ్వేల్ నాయకులు నంద గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేష్, తదితరులు ఉన్నారు.



ఇంటింటి సర్వేను పర్యవేక్షించిన జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ

నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కొరకు నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను మండల వ్యాప్తంగా సవ్యంగా నిర్వహిస్తున్నామని, మండల ప్రజలు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని స్థానిక ఎంపీడీఓ ఆనంద్ తెలిపారు. హౌస్ స్టిక్కరింగ్ నిర్దేశిత సమయంలో పూర్తి చేశామన్నారు. మూడో రోజు సర్వే పర్యవేక్షణలో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ సీహెచ్ ఎల్లయ్య, స్థానిక తహసీల్దార్ షేక్ కరీంతో పాటు మండలాన్ని సందర్శించారని సర్వే నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారని, అలాగే ఎన్యుమారటర్లకు పలు సూచనలు చేసినట్టు ఎంపీడీఓ తెలిపారు. మండల వ్యాప్తంగా సర్వే చేయాల్సిన మొత్తం 5273 ఇండ్లకు గాను మూడో రోజు అయిన సోమవారం వరకు 1122 ఇండ్లు సర్వే పూర్తి చేశామని పేర్కొన్నారు. సర్వేలో ముఖ్యంగా 56 ప్రశ్నలు, వివరాలు సేకరిస్తున్నామని, ఉప ప్రశ్నలతో కలుపుకుంటే 75 వరకు ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా సర్వే చేసిన అన్ని గ్రామాలలో ప్రజలు పూర్తి సహకారం అందిస్తున్నారని, మిగతా వారు కూడా తమ పూర్తి సహకారాలు అందిస్తారని, నిర్దేశించిన కాల వ్యవధిలో సర్వే పూర్తి చేస్తామని ఎంపీడీఓ ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.



ప్రజావాణిలో రెవెన్యూ పరమైన సమస్యపై ఒక ఫిర్యాదు

నవతెలంగాణ-నార్సింగి

జిల్లా ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశానుసారం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ పరమైన సమస్య పరిష్కారం కోసం ఒక ఫిర్యాదు అందిందని, స్థానిక తహసీల్దార్ షేక్ కరీం తెలిపారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నార్సింగి గ్రామం నుంచి రెవెన్యూకు సంబంధించిన సమస్య పై ఒక దరఖాస్తు అందిందని అన్నారు. ఫిర్యాదు దారుని ఫిర్యాదును పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో మండల ప్రజలు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. సర్వేతో ప్రజలకు మేలు జరుగుతుందని, సర్వేతో నూతన పథకాలు ప్రవేశ పెట్టడానికి, రాజకీయంగా, పాలనాపరంగా, పథకాల పరంగా ఇది చాలా ఉపయోగ పడుతుందని, ప్రజలు అనుమానాలను వీడి సర్వేలో వివరాల నమోదు కోసం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు అన్ని వివరాలు తెలుపాలని, అన్ని విధాలుగా సహకారం అందించాలని ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ షేక్ కరీం మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



కార్తీక మాసం శివనామ స్మరణం

నవతెలంగాణ-వెల్దుర్తి

కార్తీక మాసం అత్యంత శుభప్రదంగా పరిగణిస్తున్నారు. ఈ పవిత్ర పుణ్యమాసం రెండో సోమవారం ప్రారంభమైంది. కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఉమ్మడి మాసాయిపేట్ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, వెల్దుర్తి మండలాల్లో శివ క్షేత్రాలు భక్తుల శివనామ స్మరణతో కిటకిటలాడుతున్నాయి. దీపారాధనలతో పాటు, తులసి కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తున్నారు. భక్తులు తెల్లవారు జామున చన్నీటి నీటితో నది స్నానాలు పవిత్ర పుణ్య స్థానాలు ఆచరిస్తుంటారు. దీపారాధనతో పుణ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఉపవాసాలతో శివుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేస్తూ శివ ధ్యానంలో పరవశించిపోతారు. సోమవారం మండల కేంద్రంలోని బస్వాపూర్ పరిసరాల్లో స్వయంభుగా వెలిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సైతం దేవాలయంలో కార్తీకమాస సందడి నెలకొంది, రోజురోజుకి భక్తుల తాకిడి పెరుగుతుంది. స్వయంభుగా వెలిసిన శివలింగానికి శివనామస్మరణతో ప్రత్యేక పూజలు దీపారాధన చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



చోరి కేసుల్లో నిందితుడికి రిమాండ్

నవతెలంగాణ-జిన్నారం, గుమ్మడిదల

పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతూ తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేస్తూ చోరీలు చేసే ఓ వ్యక్తిని గుమ్మడిదల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జిన్నారం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్ జిల్లా పోచం మైదాన్‌కు చెందిన హమీద్ సయ్యద్ అలియాస్ అహ్మద్ ప్రస్తుతం హైదరాబాదులోని చార్మినార్ ప్రాంతంలో నివాసం ఉంటూ కూలీ పనులు చేసేవాడు. అయితే అక్రమమైన మార్గంలో డబ్బు సంపాదించాలని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలోనే మండల కేంద్రమైన గుమ్మడిదలకు చెందిన చిమ్ముల రవీందర్ రెడ్డి ఇంట్లో దొంగతనం చేసి.. బంగారు నగలు అపహరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీఐ సుధీర్ కుమార్ గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ మున్నా నాయక్, కిషోర్, పిసి సంపత్ ఎఫర్ట్‌తో వేగవంతంగా దర్యాప్తు నిర్వహించి సిసి టీవీ కెమెరాల ద్వారా నిందితుడు హమీద్ సయ్యద్‌ను పట్టుకున్నారు. కేసును చేధించిన పోలీసులను సిఐ అభినందించారు. చోరీలకు పాల్పడుతున్న నిందితుడు హమీద్ సయ్యద్ పై రాష్ట్రంలోని పలు జిల్లాల్లో దాదాపు 150 నుంచి 200 వరకు పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ విలేకర్ల సమావేశంలో జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్‌తో పాటు గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



డ్రయినేజీలో పడి పారిశుధ్య కార్మికుడు మృతి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



డ్రయినేజీ శుభ్రం చేస్తుండగా.. ప్రమాదవశాత్తు అందులోనే పడిపోయి ఓ పారిశుధ్య కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన బొల్లారం మున్సిపల్‌లో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లంబాడీ నరసింహ(45) అనే పారిశుధ్య కార్మికుడు విధుల్లో భాగంగా బాలాజీనగర్‌లో సోమవారం రోజున డ్రయినేజ్ శుభ్రం చేస్తున్నాడు. అయితే ప్రమాదవశాత్తు అతడ అదే డ్రయినేజీలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్‌కి విజ్ఞప్తి చేశారు. ఘటనా స్థలానికి చేరుకుని దగ్గర ఉండి మృతదేహాన్ని బయటికి తీయించారు. పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడి మురికి లో సైతం పని చేస్తున్నారని అలాంటి వారి పట్ల సేఫ్టీ పద్ధతులు పాటించి ఉంటే ఇలా జరిగి ఉండేది కాదన్నారు.మృతి చెందిన నరసింహ కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో మున్సిపల్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మొద్దు

నవతెలంగాణ-మిరుదొడ్డి



విద్యార్థులు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావద్దని, అపరిచిత వ్యక్తులు మాటలు నమ్మొద్దని షీ టీం సిద్దిపేట బృందం కిషన్ మిరుదొడ్డి ఎస్ఐ శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలను, ఓటీపీలను అడుగుతే ఎవరూ చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్తు అంత మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళలకు భద్రత కోసం చట్టాలు ఉన్నాయి వాటిని మహిళలు సద్వినియోగం చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సాధించాలని తెలిపారు. డ్రగ్స్ మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి పోలీస్ సిబ్బందితోపాటు పాల్గొన్నారు.